
ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -131 | పేజీలు - 8 | వెల - 03/- | శనివారం 23 ఆగస్టు 2025



# ఎరువుల కొరత లేకుండా చర్యలు

కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

విజిలెన్స్ అధికారులను అప్రమత్తం చేసిన సిఎం

ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్లకు సిఎస్ ఆదేశం

**అమరావతి,ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమీక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా మిగతా2లో...

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా

బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి


2లో

## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన

ఓటు సవరణకు గడువు పెంచాలని ఇసికి ఆదేశం



**న్యూఢిల్లీ,ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్) :**బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్‌ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ మిగతా2లో...



## దేశానికి రోల్ మోడల్‌గా నైపుణ్య పోర్టల్

- అధికారులతో సమీక్షించిన మంత్రి లోకేశ్

**అమరావతిఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్) :**ఓవైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధిపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. కొత్త ఉద్యోగాలు సృష్టించేందుకు చర్యలు తీసుకుంటుంది.. ఇక, ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న నైపుణ్యం పోర్టల్ ను దేశానికే రోల్ మోడల్ గా నిలిచేలా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మిగతా2లో...

## సాస్కి పూర్వోదయ పథకం తరహాలో నిధులు

నిర్మలా సీతరామన్‌కు సిఎం చంద్రబాబు వినతి



**న్యూఢిల్లీ,ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపట్టను న్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసాయం అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సాస్కి, పూర్వోదయ పథకం తరహాలో రాష్ట్రానికి నిధులు కేటాయించాలని చంద్రబాబు కోరినట్లు- సమాచారం. ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగడియాతోనూ సీఎం సమావేశమయ్యారు. సీఎం చంద్రబాబుతో పాటు- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. ఎకనమిక్ -టైమ్స్ నిర్వహించే వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో సీఎం పాల్గొననున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మిగతా2లో...



# నక్సల్స్‌కు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మద్దతు

అందుకే అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం

విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది

కేరళల పర్యటనలో హోంమంత్రి అమిత్ షా

**తిరువనంతపురం,ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** విపక్షాల తరఫున ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేస్తున్న జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి కారణంగా దేశంలో నక్సలిజం బలపడిందని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా ఆరోపించారు. సల్వాజుడుం కేసులో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పు ఇవ్వక పోయి ఉంటే 2020 కన్నా ముందుగానే దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని అంతమొందించి ఉండేవారమని పేర్కొన్నారు. మలయాళం పత్రిక మనోరమ న్యూస్ కాన్‌క్లేవ్‌ను ప్రారంభించిన సందర్భంగా అమిత్‌షా మాట్లాడారు. ఉప రాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిగా సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేసుకోవడంతోనే కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలు మరింత దిగజారాయని అన్నారు. 'సుదర్శన్‌రెడ్డి అనే వ్యక్తి నక్సలిజానికి సాయం చేశారు.ఆయన సల్వా జుడుం తీర్పుని చ్చారు. సల్వా జుడుం తీర్పు ఇవ్వకపోయి ఉంటే నక్సల్స్ ఉగ్రవాదం 2020నాటికే అంతమై ఉండేది. నక్సల్స్ సిద్ధాంతాలతో స్ఫూర్తి పొందినందునే ఆయన సల్వాజుడుం తీర్పునిచ్చారు' అని అమిత్‌షా వ్యాఖ్యానించారు. మావోయిస్టులపై పోరాటంలో భాగంగా గిరిజన మిగతా2లో...

# స్మార్ట్ కార్డుతో రేషన్ పంపిణీ

- అక్రమాలకు చెక్ పెట్టేలా చర్యలు
- మీడియాతో మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి,ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** టెక్నా లజీ వినియోగంతో పారదర్శకతతో సంక్షేమం అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. సుపరి పాలనలో భాగంగా అనేక సంస్కరణలు తీసుకు వచ్చామని ఉద్ఘాటించారు. ఈ నెల 25వ తేదీ నుంచి స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ ప్రారంభి స్తామని వెల్లడించారు.శుక్రవారం విజయవాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. మీడియాతో ఆయన మాట్లాడారు.ఈనెల 25వ తేదీన 9 జిల్లాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. వచ్చేనెల 15 తేదీ వరకు నాలుగు విడతల్లో మిగతా2లో...


2లో

## సీపీఐ అగ్రనేత సురవరం కన్నుమూత

అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లో తుదిశ్వాస

విద్యార్థి నేత నుంచి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు కొనసాగిన ప్రస్థానం

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మద్దతు ఇచ్చిన నేత

నల్లగొండ నుంచి రెండుసార్లు ఎంపీగా ప్రాతినిధ్యం

సురవరం మృతిపై పలువురు ప్రముఖుల సంతాపం

తెలంగాణ మట్టిబిడ్డ సుధాకర్‌రెడ్డి: కేసీఆర్



# పార్టీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్...

25 పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకులు

## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ ప్రక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇరశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయాంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.

## దేశానికి రోల్ మోడల్‌గా నైపుణ్య పోర్టల్

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్య విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి నారా లోకేష్.. ఈ సందర్భంగా నైపుణ్యం పోర్టల్ ను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.. సెప్టెంబర్‌లో నైపుణ్యం పోర్టల్ ప్రారంభానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో నైపుణ్యం పోర్టల్ ను అనుసంధానించాలని సూచించారు నారా లోకేష్. నైపుణ్యం పోర్టల్ డెమోను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పరిశీలించారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పోర్టల్ ను అభివృద్ధి చేయలేదన్నారు లోకేష్.. రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలతో పాటు- న్యాక్, సీడాప్ ను పోర్టల్ తో అనుసంధానించనున్నట్లు- అధికారులు వివరించారు. ఏడాదికి 50 వేల మంది యువతకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటు-ందని తెలిపారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3 వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్‌లో ఎన్ రోల్ చేసినట్లు- అధికారులు వివరించారు.. పరిశ్రమ అవసరాలకు తగ్గట్లు-గా యువతను సన్నద్ధం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదే సమావేశంలో ఇంటర్ విద్యకు సంబంధించిన పలు అంశాల పై చర్చించారు. దృష్టి లోపం గల విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేసారు. వారికి మరిన్ని సదుపాయాలు కల్పించాలని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు..

## సాస్కి, పూర్వోదయ పథకం తరహాలో నిధులు

(మొదటి పేజీ తరువాయి)

నాయుడు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పలువురు కేంద్రమంత్రులను కలిసి ఏపీ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చిస్తున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు షెడ్యూల్ బిజీ బిజీగా ఉంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు సమావేశం అయ్యారు.ఏపీకి ఆర్థిక సహాయంపై ఈ భేటీ-లో చర్చించారు. రాష్ట్రంలో చేపట్టిన పలు ప్రాజెక్టులకు ఆర్థిక సాయం కోరారు. ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం వివరించారు. సాస్కితో పాటు- పూర్వోదయ పథకం తరహాలో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ఏపీకి నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. దాదాపు 50 నిమిషాల పాటు- ఈ సమావేశం కొనసాగింది. ఈ భేటీ-లో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెలుగుదేశం ఎంపీలు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యదర్శిగా కూనంనేని

- వరుసగా రెండోసారి ఎన్నిక

**హైదరాబాద్,ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ప్రజాగొంతుక, పీడిత ప్రజల ఆశాజ్యోతి, శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మేడ్చల్ జిల్లా గాజుల రామారంలోని కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వర రావు నగర్‌లో గత మూడు రోజులుగా జరుగుతున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల్లో శుక్రవారం సాంబశివ రావును ఎన్నుకున్నారు. ఈ మేరకు సిపిఐ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్తగూడెం శాసనస భ్యుడిగా ఉన్న సాంబశివరావు ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. పార్టీ మహా సభల సందర్భంగా ఆయనను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సాంబశివ రావు పార్టీ జాతీయ నేతలు, రాష్ట్ర నేతలు, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అమరావతిపై వైకాపా నేతలు దుష్ప్రచారం

- మానుకోకుంటే ప్రజలే ఛీ కొడతారు: నారాయణ

**అమరావతిఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్) :**అమరావతిపై వైకాపా నేతలు దుష్ప్రచారం మానుకోవాలని మంత్రి నారాయణ సూచించారు. లేకుంటే ప్రజలు ఛీత్కరించుకుంటారని అన్నారు. కొండవీటి వాగు వద్ద సమస్య ఏంటో తెలుసుకోకుండా దుష్ప్రచారం చేశారని మంత్రి నారాయణ మండిపడ్డారు. రాజధానిలో నీరుకొండ వద్ద కొండవీటి వాగును శుక్రవారం ఆయన పరిశీలించారు. వెస్ట్ బైపాస్ బ్రిడ్జి కింద వాగు.. ప్రవాహానికి 25 అడుగుల లోతులో ఉండాలని అయితే, పూర్తిగా మట్టితో నిండిపోవడంతో నీళ్లు వెనక్కి వచ్చాయని చెప్పారు. అధికారులు స్పందించి రోడ్డుకు గండికొట్టి నీటిని బయటకు పంపించారని చెప్పారు. నిజాలు తెలుసుకోకుండా పనిగట్టుకొని దుష్ప్రచారం చేయడం సరికాదు. అమరావతిలో ఎంత వరద వచ్చినా ఇబ్బంది లేకుండా నెదర్లాండ్స్ వాళ్లు డిజైన్ చేశారు. రాజధాని పనులు జరుగుతుండటంతో ఇలా జరిగింది. ఒక కంపెనీ వాళ్లు తమ ఆఫీసుకు వెళ్లేందుకు వాగుమీద రోడ్డు వేసేశారు. వర్షాలకు ముందు మట్టి తొలగించి ఉంటే సమస్య ఉండేది కాదు. రోడ్డుకు గండి పెట్టిన 24 గంటల్లోనే మొత్తం నీళ్లు వెళ్లిపోయాయి. అమరావతిని ఆపాలని చూస్తే ప్రజలే ఛీ కొడతారని నారాయణ అన్నారు.

## నక్సల్స్‌కు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

యువతను కోయ కమాండోలు, సల్వా జుడుం పేరిట ప్రత్యేక పోలీసు అధికారులుగా నియమించడాన్ని సుప్రీంకోర్టు 2011లో రద్దు చేసింది. ఇది చట్టవ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధం అని నాడు సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్న సుదర్శన్‌రెడ్డి తీర్పు చెప్పారు. వామపక్షాల ఒత్తిడితోనే కాంగ్రెస్ పార్టీ నక్సలిజాన్ని ప్రోత్సహించే వ్యక్తిని తమ అభ్యర్థిగా నిలబెట్టిందని షా ఆరోపించారు.

## సీపీఐ అగ్రనేత సురవరం కన్నుమూత

**హైదరాబాద్, ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి (83) కన్నుమూశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిశారు. సీపీఐ రాష్ట్ర మహాసభలు మూడు రోజులుగా హైదరాబాద్ శివారులోని జరుగుతుండగా, శుక్రవారం నూతన కమిటీ ఎన్నికతో సభలు ముగిశాయి. ఇంతలోనే సురవరం మరణ వార్త తెలియడంతో సీపీఐ నాయకులు, కార్యకర్తలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సురవరం మరణం విషయం తెలియగానే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని కొండ్రావుపల్లి గ్రామంలో 1942 మార్చి 25లో జన్మించిన సురవరం.. 1998, 2004లో రెండుసార్లు నల్లగొండ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. సీపీఐ విద్యార్థి విభాగం ఏఐఎస్ఎఫ్ నుంచి మొదలైన ఆయన ప్రస్థానం సీపీఐ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది.


## ఎరువుల కొరత లేకుండా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు- ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా...రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ భరోసా ఇస్తోంది. అవసరానికి మించి ఎరువులు అందుబాటు-లో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని అధికారులు చెప్పారు. గతం కంటే ఇప్పుడు ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. అలాగే రైతులు కూడా అవసరానికి తగ్గట్టే యూరియాను కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు... సమయానికి, సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వ్యవసాయ శాఖ స్పష్టం చేస్తోంది. క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టిందని చెప్పారు. అలాగే ధరలు పెరగకుండా చూస్తున్నామని అధికారులు చెబుతున్నారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రణాళికలతో ఎరువుల సరఫరా చేపట్టింది. గత ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 8,76,928 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ సంవత్సరం అదే కాలానికి 10,96,239 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగమయ్యాయి. అంటే, గత సంవత్సరం కంటే 2,19,311 మెట్రిక్ టన్నులు అధికంగా ఎరువులను రైతులు కొనుగోలు చేశారు. యూరియా వినియోగం 2024లో 3,74,290 మెట్రిక్ టన్నుల నుంచి ఈసారి 4,57,727 మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇది 83,436 మెట్రిక్ టన్నుల అధిక వినియోగాన్ని సూచిస్తోందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. డీఏపీ వినియోగం 1,17,582 మెట్రిక్ టన్నుల నుంచి 1,37,884 మెట్రిక్ టన్నులకు పెరిగి 20,302 మెట్రిక్ టన్నుల పెరుగుదల కన్పిస్తోన్న విషయాన్ని అధికారులు వివరిస్తున్నారు. పొటాష్ వినియోగం 39,054 మెట్రిక్ టన్నుల నుంచి 54,276 మెట్రిక్ టన్నులకు పెరిగి 15,222 మెట్రిక్ టన్నుల మేర పెరిగిందని అధికారులు చెబుతున్నారు. ఇక కాంప్లెక్స్ ఎరువులు 2,83,866 మెట్రిక్ టన్నుల నుంచి 3,74,229 మెట్రిక్ టన్నులకు చేరి 90,363 మెట్రిక్ టన్నుల వినియోగం ఎక్కువైంది. సూపర్ ఫాస్ఫేట్ వినియోగం కూడా 62,136 మెట్రిక్ టన్నుల నుంచి 72,123 మెట్రిక్ టన్నులకు పెరిగి 9,987 మెట్రిక్ టన్నుల పెరుగుదల కనబరిచిందని అధికారులు చెప్పారు. యూరియా...ఎరువుల కొరత రాకుండా నెలవారీ సరఫరా ప్రణాళికలు అమలు చేసి, అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో ఎరువులు అందుబాటు-లోకి తీసుకువస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కొందరు రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేస్తున్నారని దీని వల్ల ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్ కోసమే కాకుండా.. రబీ సీజన్ నిమిత్తమూ ఇప్పుడే ఎరువులను కొనుగోలు చేస్తున్నట్టు- తాము గుర్తించినట్టు- అధికారులు వివరిస్తున్నారు. అందుబాటులో ఉన్న ఎరువుల్లో ఇకపై 70 శాతం ఎరువులను మార్క్ ఫెడ్ కు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఎరువుల సరఫరా విషయంలో నిత్యం ట్రాకింగ్ పెట్టేలా చూడాలని... బ్లాక్ మార్కెట్టుకు తరలించిన వారిపై కేసులు పెట్టాలని.. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

## అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

### దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా
### బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి



**పాట్నా,ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ-పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## స్మార్ట్ కార్డుతో రేషన్ పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

పండుగ వాతావరణ ంలో స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి పండుగ వాతావరణంలో కార్డుల పంపిణీ ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. 1.45 కోట్ల కుటు-ంబాలకు స్మార్ట్ రైస్ కార్డులను ఉచితంగా ఇంటింటికీ వెళ్లి అందజేస్తామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70లక్షల కార్డుదారులకీ స్మార్ట్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. క్యూఆర్ కోడ్‌తో సహా ... పలు సాంకేతిక అంశాలతో స్మార్ట్ కార్డులు తయారు చేశామని పేర్కొన్నారు. మండలాల వారీగా స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తైందని చెప్పుకొచ్చారు. స్మార్ట్ రైస్ కార్డుతో స్వైప్ చేసి సరుకులు పొందవచ్చని సూచించారు. సరుకుల పంపిణీ సమాచారాన్ని ఎప్పటి కప్పుడు కేంద్ర సర్వర్‌కు చేరవేస్తుందని వివరించారు. ప్రస్తుతం వృద్ధులు, వికలాంగులకు 16.70లక్షల మందికి సరుకులను డోర్ డెలివరీ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పర్యవేక్షణలో లోపం లేకుండా పకడ్బందీగా కార్డులు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ వారు ఎక్కడినుంచైనా రేషన్ తీసుకోవచ్చని సూచించారు. స్మార్ట్ కార్డుల రాకతో డీలర్ల అక్రమాలకు చెక్ పడుతుందని చెప్పుకొచ్చారు. స్మార్ట్ కార్డులతో పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా సమర్థవంతంగా పర్యవేక్షణ జరుగుతుందని వెల్లడించారు. మార్కెట్ ధరలు పెరిగినప్పుడు తప్పకుండా పౌర సరఫరాల ద్వారా అదనపు సరుకులు పంపిణీ చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఈనెల 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ ప్రారంభించనున్నట్లు- నాదెండ్ల మనోహర్ తెలిపారు. తొలిరోజు 9 జిల్లాల్లో పంపిణీ చేస్తామన్నారు. సెప్టెంబర్ 15 వరకు మొత్తం 4 విడతల్లో పండుగ వాతావరణంలో స్మార్ట్ కార్డులను అందిస్తామని వివరించారు. 25న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తాం. ఆ తర్వాత ఈనెల 30, వచ్చే నెల 6, 15వ తేదీల్లో విడతల వారీగా మిగిలిన జిల్లాల్లో అందిస్తాం. ప్రజాప్రతినిధులతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. 1.45 కోట్ల కుటుంబాలకు మహిళల పేరిట తయారు చేసిన స్మార్ట్ రైస్ కార్డుదారులకు ఉచితంగా ఇంటింటికీ వెళ్లి అందజేస్తాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70లక్షల మందితో పాటు- చిరునామా మార్పు చేసుకున్నవారికీ ఇస్తాం. రాష్ట్రంలో ఇతర జిల్లాలకు వలస వెళ్లినవారు.. పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకోవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే కుటుంబ వివరాలు సహా సరకుల సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకోవచ్చని మనోహర్ తెలిపారు.

## పార్టీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్...

### 25 పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకులు

**ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ అధికార పక్షం టీడీపీ ఇప్పుడు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 25 పార్లమెంటు నియోజకవర్గాల్లో పార్టీ కమిటీల ఏర్పాటును పర్యవేక్షించేందుకు పరిశీలకులను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఈ నియామకాలను ఖరారు చేశారు.ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ముగ్గురు సీనియర్ నేతలతో కూడిన బృందాన్ని పరిశీలకులుగా నియమించారు. అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, పత్తిపాటి పుల్లారావు వంటి ప్రముఖ నేతలకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ పరిశీలకులు తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో సర్వసభ్య సమావేశాలు నిర్వహించి, పార్టీ కమిటీల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను స్వీకరించి, సమన్వయం చేస్తారు.ఈ సమావేశాలను మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

అనకాపల్లి, నర్సాపురం, ఏలూరు, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గాల్లో సమావేశాలు జరుగుతాయి.ఆగస్టు 25: అరకు, కాకినాడ, అమలాపురం, బాపట్ల, రాజంపేట, చిత్తూరు, కడప, హిందూపురం నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహిస్తారు.

#### పార్లమెంట్ వారీగా సర్వసభ్య కమిటీ వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

1. అరకు (%ూ) -% బందెలం అశోక్, బడేటి రాధాకృష్ణ, కొండపల్లి శ్రీనివాస్
2. శ్రీకాకుళం %-% వంగలపూడి అనిత, నజీర్ అహ్మద్, కర్రోతు బంగార్రాజు
3. విజయనగరం - మహ్మద్ అహ్మద్ షరీఫ్, పీజీవీఆర్ నాయుడు (గన్నా బాబు), వాసంసెట్టి సుభాష్
4. విశాఖపట్నం %-% నిమ్మల రామానాయుడు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కుడిపూడి సత్తిబాబు
5. అనకాపల్లి %-% ఏలూరి సాంబశివరావు, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, దేగల ప్రభాకర్
6. కాకినాడ %-% కింజరాపు అచ్చెన్నాయుడు, అరిమిల్లి రాధాకృష్ణ, ప్రణవ్ గోపాల్
7. అమలాపురం %-% కొల్లు రవీంద్ర, జి.వి. అంజనేయులు, గొట్టిముక్కల రఘురామరాజు
8. రాజమండ్రి %-% పత్తిపాటి పుల్లారావు, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కొలుసు పార్థసారథి
9. నర్సాపురం %-% పొంగూరు నారాయణ, నూకసాని బాలాజీ, అనిమిని రవినాయుడు
10. ఏలూరు %-% గొట్టిపాటి రవి, బుద్దా నాగ జగదీష్, ఎం.ఎస్. రాజు
11. మచిలీపట్నం %-% కాల్వ శ్రీనివాసులు, దామచర్ల సత్యనారాయణ, పీలా గోవింద సత్యనారాయణ
12. విజయవాడ %-% పయ్యావుల కేశవ్, బి.టి. నాయుడు, పొలం రెడ్డి దినేష్ రెడ్డి
13. గుంటూరు %-% ఎన్ఎమ్‌డీ ఫరూక్, మద్దిపాటి వెంకట్రాజు, కిమిడి నాగార్జున
14. నరసరావుపేట %-% జ్యోతుల నెహ్రూ, కొనకళ్ళ నారాయణ, మందలపు రవి
15. బాపట్ల %-% పంచుమర్తి అనురాధ, వీరంకి వెంకటగురుమూర్తి, మన్నే సుబ్బారెడ్డి
16. ఒంగోలు %-% గుమ్మిడి సంధ్యారాణి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కనపర్తి శ్రీనివాస్
17. నెల్లూరు %-% ఆనగాని సత్య ప్రసాద్, పులివర్తి వెంకట మణిప్రసాద్, డూండి రాకేష్
18. తిరుపతి %-% మంతెన రామరాజు, ఎస్. సవిత, బుచ్చి రామ్ ప్రసాద్
19. రాజంపేట %-% ఆనంరామనారాయణరెడ్డి, గన్ని వీరాంజనేయులు, వై. నాగేశ్వరరావు యాదవ్
20. చిత్తూరు %-% బి.సి. జనార్థనరెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, పిల్లి మణిక్యాలరావు
21. నంద్యాల %-% సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోవెలమూడి నాని, పూల నాగరాజు
22. కర్నూలు %-% నక్కా ఆనందబాబు, బి.కె. పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
23. కడప %-% బీదా రవిచంద్ర, బి.వి. జయనాగేశ్వరరెడ్డి, నాదెండ్ల బ్రహ్మంచౌదరి
24. అనంతపురం %-% ఎన్. అమర్నాథ్ రెడ్డి, డా. డోలా బాల వీరాంజనేయస్వామి, మద్దిపట్ల సూర్యప్రకాశ్
25. హిందూపురం %-% దేవినేని ఉమామహేశ్వరరావు, టి.జి. భరత్, మారెడ్డి శ్రీనివాసరెడ్డి

# వెల్వడం పి ఏ సి ఎస్ తిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న సామినేని ఉదయభాను







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)** మైలవరం మండలం, వెల్వడం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం త్రి సభ్య కమిటీ చైర్మన్ గా జనసేన పార్టీకు చెందిన నాయకులు పురమా సతీష్ కుమార్, మెంబర్లుగా గంజ అంజినేయులు పత్తిపాటి వినోద్ రావు నియమించబడ్డ సందర్భంగా వారి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముందుగా బాధ్యతలు స్వీకరిస్తున్న త్రి సభ్య కమిటీ వారిని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పురమా సతీష్ కుమార్ ప్రజల సమస్యలు అలాగే రైతుల సమస్యలపై అవగాహన చేసుకొని పిఏసిఎస్ బ్యాంకు చైర్మన్ గా సమర్థవంతం గా సేవలు సేవలు అందించాలని సూచించారు. కేవలం రైతులకే కాకుండా కుల వృత్తుల వారికీ, ఇతర దిగువ మధ్యతరగతి ప్రజలకు కూడా వారి వారి అవకాశాలను బట్టి రుణాలు కల్పించాలని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ , నాయకత్వం బలపరుచుకోవడా నికి అవకాశంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం ఇంచార్జ్ మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ), మైలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ పునకల్లా నవ్యశ్రీ,వైస్ చైర్మన్ రాజు, ఉమ్మడి కృష్ణ జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, టీడీపీ ప్రధాన కార్యదర్శి జంపాలా సీతారామయ్య, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి, జనసేన పార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, టీడీపీ నరసింహ రావు, జనసేన పార్టీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, ఆకుతోట లక్ష్మీ తులసి, చెరుకుమల్లి రాధిక, రెడ్డిగూడెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు కాంతారావు, ఉపాధ్యక్షులు సుందరం రెడ్డి ఉదయ్, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, వెల్వడం గ్రామ పార్టీ అధ్యక్షులు అవినాష్ మైలవరం నియోజక వర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈపీటీఎస్‌లో సమాచార నిక్షిప్తంపై దృష్టిపెట్టండి

## - రియల్ టైమ్ గవర్నెన్స్‌కు డేటా అప్‌లోడ్ కీలకం
## - ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్ అనేది ఉండకూడదు - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)** వివిధ శాఖలు, విభాగాల అంతర్గత పాలనా సామర్థ్యంతో పాటు నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్) రూపొందించిన ఎంప్లాయి పెర్‌ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టమ్ (ఈపీటీఎస్) పోర్టల్‌లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు నిక్షిప్తం చేయడంపై దృష్టిపెట్టా లని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.



ఈపీటీఎస్ పోర్టల్‌లో సమాచారం అప్‌లోడ్ ప్రగతిపై కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ సెక్షన్ల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లతో పాట శాఖలవారీగా జిల్లాస్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు డేటా అప్‌లోడ్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. జీవోలు, మెమోలు, సర్క్యులర్లు, నోటిఫికేషన్లు, లెటర్స్, యాక్ట్స్, విధానాల డాక్యుమెంట్లు, ప్రొసీడింగ్స్ ఇలా వివిధ రూపాల్లోని సమాచారాన్ని **https://epts.ap.gov.in/** పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం అనేది కనిపించకూడదని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సమాచారాన్ని అప్‌లోడ్ చేయాలని సూచించారు. పెండింగ్ అనేది ఉండకకూడదని స్పష్టం చేశారు. శాఖల మధ్య డేటా యాక్సెస్, అవసరమైన సమాచారాన్ని సులభంగా తిరిగి పొందడం వంటివి ఈ ప్రక్రియతో సరళీకృతమవుతుందని పేర్కొన్నారు. పోర్టల్‌పై అధికారులు, సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని, పోర్టల్ ఏర్పాటు స్ఫూర్తిని ప్రతిబింబిం చేలా నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.
సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ ఏవో ఎ.శ్రీనివాస్‌రెడ్డి, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ పి.సలీమ్, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారి రాజేష్, మినిస్టీరియల్ సెక్షన్ అధికారి జ్యోతి,తదితరులుపాల్గొన్నారు.

# జిల్లాను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుదాం

**- పర్యాటకులను ఆకర్షించేలా సౌకర్యాలను మెరుగుపరుద్దాం**

**- పర్యాటక ప్రాంతాల సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలు కల్పిద్దాం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి,ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లాలో అత్యంత ప్రాచుర్యం పొందిన కొండపల్లి ఖిల్లా, భవానీ ద్వీపం, గాంధీ హిల్, డా.బీఆర్ అంబేద్కర్ స్మృతివనం, మొగల్రాజపురం గుహలు, మూలపాడు బటర్‌ఫ్లై పార్కు వంటి పర్యాటక ప్రాంతాలతో పాటు కనకదుర్గమ్మ దేవాలయం, గుణదల మేరీమాత, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయం, వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, జగ్గయ్యపేట సమీపంలోని తిరుమలగిరి వెంకటేశ్వరస్వామి ఆలయం వంటి అనేక ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలను పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సూచించారు. కలెక్టరేట్‌లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధాకి గేట్‌వే అయిన ఎన్‌టీఆర్ జిల్లాలో పర్యాటకులు, సందర్శకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందన్నారు. రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి అనేక మంది విజయవాడ నగరానికి విచ్చేస్తున్న తరుణంలో పర్యాటక ప్రాంతాల్లో పర్యటించేలా పర్యాటకులను ఆకర్షించాల్సిన అవసరముంద న్నారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయని. ఈ నేపథ్యంలో పర్యాటక, సాంస్కృతిక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలను పర్యాటకులు సందర్శించేలా ప్రత్యేక టూర్ ప్యాకేజీలు అందుబాటులోకి తెచ్చేందుకు ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భవానీ ద్వీపాన్ని పర్యాటకులతో పాటు నగరవాసులు సందర్శించేందుకు వీలుగా వారాంతాల్లో వినోద, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ వర్గాల్లో ప్రతిభను వెలికితీసే పోటీలను నిర్వహిస్తు న్నామన్నారు. రానున్న దసరా మహోత్సవాల్లో విజయవాడ ఉత్సవాన్ని నిర్వహించనున్నా మని, ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలు విజయవాడ నగరానికి వన్నెతెచ్చే రీతిలో ఉంటాయన్నారు. విద్యలవాడ విజయవాడ నగరంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందడం ద్వారా జిల్లాను పర్యాటక హబ్‌గా మార్చేందుకు, పర్యాటక శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో కార్యాచరణను రూపొందించి ముందడుగు వేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమం లో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప పాల్గొన్నారు.

# మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)** కూటమి ప్రభుత్వం ఆయన పై అక్రమ కేసులు బనాయించి జైల్ కి పంపిన నేపథ్యంలో బేలుపై విడుదలైన సందర్భంగా తాడేపల్లిలోని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అతిథి గృహంలో నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు నియోజకవర్గ నాయకులతో కలసి ఆయన మర్యాదపూర్వ కంగా కలిసి పరామర్శించారు.

# కాచవరం కాలువ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆదేశాలు





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట నియోజకవర్గం కాచవరం కాలువ చివరలోని ఆయుకట్టు భూములు అయిన త్రిపురవరం అన్నవరం ఎక్స్టెన్షన్ ప్రాంతాలకు నీటి లభ్యత సరిగా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం గమనించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయుకట్టు భూములకు సరిపడా నీరు చేరడానికి అక్విడక్ట్ కాలువ లైనింగ్ పనులు చేపట్టడం అత్యవసరమని, అందుకోసం టెక్నికల్ సిబ్బందిని అంచనాలు సిద్ధం చేయమని సూచించినట్లు తెలిపారు. రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులను త్వరితగతిన చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాచవరం కెనాల్ చైర్మన్ కానూరి కిషోర్, కొల్లి మార్షల్ స్టాలిన్, దోగుపర్తి విష్ణు, కీత శ్రీను, భద్రం తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు



**నందిగామ ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)** చందర్లపాడు మండలం వెలది కొత్తపాలెం గ్రామంలో పార్టీ కార్యకర్త సొంగ కోటేశ్వరరావు కుమారుని వివాహా అనంతరం వారి నివాసనికి డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మైలవరంలో అంగరంగ వైభవంగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత డాక్టర్ పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు





**ఎన్టీఆర్ జిల్లా మైలవరం ప్రతినిధి, ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)** 22.08.2025 శుక్రవారం స్థానిక మైలవరం సెంటర్లోని మదర్ తెరిసా విగ్రహం వద్ద పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఏర్పాటు చేసిన మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా వంగవీటి మోహన రంగా విగ్రహమునకు పూలమాలవేసి మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు కేకును కట్ చేసినారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మెగాస్టార్ చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

# నందిగామలో యన్ ఎస్ పి కాల్వ పూడికతీత పనులకు శంకుస్థాపన



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)** ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలోని కెవిఆర్ కాలేజ్ కాల్వకట్ట వద్ద నుంచి నేషనల్ హైవే 65 వరకు గల యన్ యస్ పి (నిర్దిష్ట సిల్ట్) కాల్వ పూడిక తీత పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుక్రవారం (ఆగస్టు 22, 2025) ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, డిసి చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు, కూటమి నేతలు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రారంభోత్సవంలో తంగిరాల సౌమ్య కొబ్బరికాయ కొట్టి, కాల్వ పూడికతీత పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "నందిగామ పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. యన్ యస్ పి కాల్వలో పూడికతీత పనులు పూర్తయితే, వర్షాకాలం లో నీటి పారుదల సమస్యలు తీరి, పట్టణంలో వరదలు నివారించబడతాయి. ఈ పనులు స్థానిక ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడం లో కీలక పాత్ర పోషిస్తాయి,"అని అన్నారు. ఈ ప్రాజెక్టు కింద, కెవిఆర్ కాలేజ్ కాల్వకట్ట నుంచి నేషనల్ హైవే 65 వరకు గల కాల్వలో సిల్ట్ ఇతర అవాంఛ నీయ పదార్థాలను తొలగించి, నీటి ప్రవాహాన్ని సుగమం చేయడం జరుగుతుంది. ఈ పనులు పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడం తో పాటు, వర్షపు నీటి నిర్వహ ణను మెరుగుపరుస్తాయని అధికారులు తెలిపారు.

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ చిట్టినగర్ లోని విశ్వబ్రాహ్మణ కళ్యాణమండపం నందు విజయవాడ చిరంజీవి యువత అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ జనసేన నాయకులు షేక్ మధు మస్తాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.ఈ కార్యక్రమంలో విజయవాడ నగర చిరంజీవి యువత, జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం

**13 మందికి రూ.5,00,654 విలువైన చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన కలగుంట్ల విజయలక్ష్మి, గోల్లా కృష్ణవేణి, షేక్ ఫాతే అహ్మద్, కొప్పు బ్లేస్సి, కలకంటి నాగరాజు, కలాలి పుల్లయ్య, గుంజి తిరుపతిరావు, షేక్ ఆలీ పాషా, కుంచపు శ్రీనివాసరావు, చింతకాయల శ్రీను, కమతాల హర్షిత్ వెంకట స్వాతి, పుట్టా జయదేవ్ లకు వివిధ అనారోగ్య సమస్యల కారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స అనంతరం వచ్చిన బిల్లులను సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం మంజూరు చేయబడింది. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సిఫార్సు మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5,00,654 విలువైన చెక్కులను ఈరోజు ఎమ్మెల్యే తన నివాసంలో బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు నిజమైన వరం. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలు ఆర్థిక సమస్యల వల్ల చికిత్సలో ఇబ్బంది పడకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయం అందిస్తున్నారు. ప్రతి అర్హుడికి ఈ సాయం చేరేలా నేను కృషి చేస్తానని అన్నారు.ఇదే కాకుండా కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోంది. విద్య, వైద్యం,మహిళా సాధికారత, యువత ఉపాధి, రైతు సంక్షేమం వంటి ప్రతీ రంగంలో కొత్త పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు మేలు చేసే పనిలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు మల్లెల కొండయ్య, వేదులాపురి సైదా నాయకులు గాలం శ్రీను, షేక్ షబ్బు తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీని మంచి కోసం ఉపయోగించండి

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి వెల్లడి.

## సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి.




**తిరుపతి ఆగస్టు 22 (రిపబ్లిక్ న్యూస్)**
తిరుపతిలో జరిగిన "సైబర్ సెక్యూరిటీ %డ% ఎథికల్ హ్యాకింగ్" వర్క్‌షాప్‌కు తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి . ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులలో సైబర్ అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రసంగించిన డాలర్స్ దివాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ వర్చువల్ ప్రపంచంలో డేటా ప్రాముఖ్యత పెరుగుతున్న ఈ రోజుల్లో, సైబర్ హ్యాకింగ్ నుండి రక్షణ పొందడం అత్యంత కీలకమన్నారు. నేటి యువత సాంకేతికంగా ముందంజలో ఉండాలి. కేవలం ఉపయోగించడమే కాకుండా, సురక్షితంగా ఆ టెక్నాలజీని వినియోగించే నేర్పు అవసరమని స్పష్టం చేసారు. ఈ తరహా వర్క్‌షాపులు విద్యార్థులకు నూతన దిశను అందిస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఐటీ రంగ నిపుణులు అర్జున్,ప్రసాద్ రెడ్డి, అవినాష్, శ్యాం, రూప్ సాగర్, ధనుష్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు తిరుపతిలో మహిళలకు పసుపు కుంకుమ చీరలు పంపిణీ చేసిన కిరణ్ రాయల్ ..




**తిరుపతి ఆగస్టు 22 (రిపబ్లిక్ న్యూస్)** పవన్ కళ్యాణ్ గారు ఈరోజు ఆయన సొంత నియోజకవర్గ పిఠాపురంలో పదివేల మందికి పైగా ఈరోజు చీరలు పంపిణీ భారీ ఎత్తున కార్యక్రమం చేపట్టిన చాలా సంతోషం లో అదే స్ఫూర్తితో తిరుపతిలో కూడా జనసేన పార్టీ నేత కిరణ్ రాయల్ ఆధ్వర్యంలో శ్రీ అంకాలమ్మ దేవస్థానంలో ఇక్కడ తిరుపతిలో పారిశుద్ధ కార్మికుల పని చేస్తున్న మహిళలు అలాగే కొంతమంది మహిళలకు ఇక్కడ పసుపు కుంకుమ పండ్లు చీర జాకెట్లు పంచిపెట్టడం జరిగినది అలాగే వాళ్ళందరితో కలిసి జనసేన నాయకులు అందరూ కూడా సహపంక్తి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో కిషోర్,హేమ కుమార్,సుభాషిణి,మనోజ్,సాయి దేవ్,దుర్గ,చందన,మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు..

# పొన్న గ్రామంలో పనుల జాతర 2025 కార్యక్రమం విజయవంతం.





**పొన్న 22 ఆగస్టు (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండలం పొన్న గ్రామంలో పనుల జాతర 2025 కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొన్న గ్రామం లో అభివృద్ధి పనులు, గ్రామీణాభివృద్ధి, ఉపాధి, గ్రామంలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం (ప్రజా పాలనా ప్రభుత్వం)చేపట్టిన 'పనుల జాతర 2025' కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం చేయడం జరిగింది. మొదటగా గ్రామపంచాయతీలో గ్రామసభ ఏర్పాటు చేసి పొన్న గ్రామానికి కావలసిన తదితర పనుల గురించి చర్చించిన తర్వాత కాగ్నె మాణిక్ రావు గారి పొలంలో ఏర్పాటుచేసిన ఒక షెడ్డు ప్రారంభోత్సవం చేయడం జరిగినది. ఈ సందర్భంలో ఏ పీ ఓ బీంరావ్, టెక్నికల్ అసిస్టెంట్ స్వరూప, గ్రామపంచాయతీ సెక్రటరీ షేక్. అజ్మత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బగునూరే. మాధవ్ పటేల్, బిజెపి నాయకులు కాగ్నే. మాణిక్ రావు, కరోబారి ఆడేల్లు, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముంజంపల్లి సర్పంచ్ రిజర్వేషన్ బీసీ మహిళకు కేటాయించాలి

**జగిత్యాల, ఆగస్టు 22 ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి గ్రామ సర్పంచ్ రిజర్వేషన్ ను రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ మహిళకు కేటాయించాలని కోరుతూ అదే గ్రామానికి చెందిన మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మందపల్లి శ్రీనివాస్ శుక్రవారం ధర్మపురి ఎమ్మెల్యే, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ముంజంపల్లి గ్రామంలో మొత్తం జనాభా 1166 కాగా 770 బీసీ జనాభా ఉందని, 1986 నుండి ఇప్పటి వరకు సర్పంచ్ గా బీసీ మహిళ రిజర్వేషన్ కాలేదన్నారు. జనాభా ప్రాతిపదికన ముంజంపల్లి గ్రామ సర్పంచ్ రిజర్వేషన్ బిసి మహిళకు కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. అలాగే గ్రామపంచాయతీ వ్యవస్థ ప్రారంభం నుండి ఇప్పటివరకు ఎండపల్లి మండలంలోని అనేక గ్రామాల్లో సర్పంచ్ గా బీసీ మహిళలకు అవకాశం దక్కలేదని, అలాంటి గ్రామాలపై దృష్టి సారించి కాంగ్రెస్ ప్రజా పాలనలో బీసీ మహిళలకు రిజర్వేషన్ లలో ప్రాధాన్యత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు, దీనిపై మంత్రి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించారని మందపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎండి రహీం, తోకల మల్లేశం, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రతిఫలం చెల్లించక తప్పదు: పెద్దిరెడ్డి

**తిరుపతి రిపబ్లిక్ న్యూస్ఆగస్టు 22**



సీఎం చంద్రబాబు ప్రభుత్వం కక్ష్యపూరితంగా వ్యవహరిస్తోందని వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని ఆయన శుక్రవారం రాజమండ్రి జైలులో పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గతంలో చంద్రబాబు ఇదే జైలులో ఉండగా ఆయనకు ఎన్నో మర్యాదలు అందాయన్నారు. త్వరలోనే %వీ% బయటికి వస్తారని, కూటమి ప్రభుత్వం ప్రతిఫలం అనుభవించక తప్పదని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా సిరికొండ మండలంలో పనుల జాతర2025 కార్యక్రమం





**సిరికొండ 22 ఆగస్టు (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
సిరికొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అన్ని నియోజకవర్గాల్లో ప్రారంభం కానున్న అభివృద్ధి పనులు, గ్రామీణాభివృద్ధి, ఉపాధి, పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం (ప్రజా పాలనా ప్రభుత్వం)చేపట్టిన 'పనుల జాతర 2025' కార్యక్రమం సిరికొండ మండల కేంద్రంలో అధికారులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంలో అధికారులు మండల కేంద్రం లోని గొర్బండ్.లక్ష్మన్ నిర్మించిన పశువుల పాకను అధికారులు మరియు వివిధ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ,గ్రామ ప్రజలు మరియు కుటుంబ సభ్యులు తో ప్రారంభోత్సవం చేశారు. గొర్ల. మల్లేష్ ఇంటి వద్ద పశువుల పాక, మేకల షెడ్డు కోసం భూమి పూజ చేయడం జరిగింది. అట్లనే ఎప్పుడు గ్రామ ప్రజలకు, అధికారులు కు ఎల్లపుడు విపత్తుల సమయంలో లో ఏదైనా గ్రామ పంచాయతీ సమస్య ఉంటే తొందరగా అధికారుల కు చేరావేసి సమస్య సత్వర పరిష్కారం చూపినందుకుగాను,గ్రామ పారిశుద్ధ్య పనులు కూడా సకాలంలో చేపట్టిన యువ కారోబారిని రుద్రారపు.ప్రవీణ్ అధికారులు నాయకులు కలిసి సన్మానం చేసి, మరియు కేజీవీబీ హాస్టల్ లో మొక్కలు నాటి పనుల జాతర 2025 కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరికొండ మండలం ప్రత్యేక అధికారి డిఎల్ పి ఓ ఫణిందర్, ఎంపీడీఓ రవీందర్, ఏ పి ఓ బీంరావ్, టెక్నికల్ అసిస్టెంట్ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర్, గ్రామపంచాయతీ సెక్రటరీ సూర్యప్రకాష్, కారోబారి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు రైతులు గ్రామ ప్రజలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక - జితేందర్ రెడ్డి

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు 22 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లోని వెల్గటూర్,రాజక్కపల్లి, శాఖపూర్ గ్రామాలలో పనుల జాతర-2025 కార్యక్రమాలకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు హాజరైన వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక - జితేందర్ రెడ్డి పనుల జాతర -2025 లో నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.అనంతరం రాజక్కపల్లి గ్రామంలో నూతనంగా వేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృపాకర్, ఏఎంసి మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాటి సందీప్ రెడ్డి, గొల్ల తిరుపతి, మెరుగు మురళి, బందెల ఉదయ్, మేడి మల్లేష్,



దొరిశెట్టి మల్లేశం, వేముల ప్రవీణ్, ఎర్రోళ్ల సతీష్, కొండ్ర రవి,పత్తిపాక తిరుపతి,బోడకుంటి తిరుపతి, శేఖర్,శ్రీకాంత్, పోశయ్య, ఎండి. నజీర్,ఎండి జలీల్,కుంటాల రాజు,తనుగుల సురేష్,కొలకాని రవి, సంబంధిత అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం తగదు

**శ్రీశైలంప్రతినిధి,, ఆగస్టు 22,,(రిపబ్లిక్ న్యూస్)**
శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి మీద ధర్నా చేయడానికి మీడియా మిత్రులతో మాట్లాడడానికి ముందుకు వస్తున్న ఓ గిరిజన ముసుగులో వైఎస్ ఆర్ పార్టీలో ఉన్న ఓ నాయకులారా 2019 నుండి 2024 సంవత్సరం వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజనులకు జరిగిన అన్యాయం జరిగినప్పుడు మీరు వచ్చి చేసిన మంచి ఏమిటో గిరిజనులకు తెలుసు, అలాగే ఇప్పటివరకు శ్రీశైలం నియోజకవర్గం లో మీరు గిరిజనులపై చూపించిన ప్రేమ అభిమానాలు అందరూ గిరిజనులకు తెలుసు, కావున దయచేసి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పై అవాకులు చివాకులు మాట్లాడి ధర్నాలు పత్రిక ప్రకటనలు ఇక ఆపండి, గిరిజన ప్రజా సమైక్య అనేటువంటి సంఘం కావున మీ పార్టీ తరపున చేసుకోండి గిరిజనుల తరపున చేసినట్టు గిరిజనులను ఉద్ధరించినట్టు వారి బాగోవులను మీరే కాపాడినట్లు ప్రచారాలు చేసుకునే మీ ప్రాబల్యాలు పెంచుకోవడానికి లేదా సోషల్ మీడియాలో మీ యొక్క ప్రచారాలు పెంచుకోవడానికి లేకపోతే మీరు రోజు టీవీ చానల్స్ లేదా పత్రికలకు కనబడుటకు గిరిజనులను ఏదో అంతా మీరే చేస్తున్నట్టు చేస్తున్నటువంటి ప్రచార మధ్య మాలను ఇక ఆపుకోండి, గిరిజనులపై దాడి చేయడం అని మా ఎమ్మెల్యేని ప్రశ్నించి ఓ వైసిపి పార్టీ ముసుగులో ఉన్న గిరిజన నాయకులారా మీరు మీ వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనంత బాబు ఎంఐసి తన డ్రైవర్ను చంపి డోర్ డెలివరీ చేసినప్పుడు ఎక్కడ దాక్కున్నారు చంపి డోర్ ఎక్కడ ధర్నా చేశారు, అదేవిధంగా సుగాలి ప్రీతి బాయ్, విషయంలో ఎక్కడ ధర్నా చేశారు, చెప్పగలరా 2019 నుండి 2024 వరకు గిరిజనుల సంక్షేమ పథకాలు సబ్సిడీ రుణాలు అంబేద్కర్ విదేశీ విద్య ఇలాంటివి అన్ని వైసిపి పార్టీ ఎగ్గొట్టినప్పుడు ఎక్కడ ధర్నాలు చేశారు, ఎక్కడ ప్రెస్ మీట్ లు పెట్టారు ఎక్కడ టీవీ ప్రకటనలు చేశారు, అదేవిధంగా కర్నూలు లో గిరిజన మహిళ ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని తెలిసినప్పుడు,ఎస్ఎల్ తండశివ నాయక్ మీద దాడి జరిగినప్పుడు నాటి ఎమ్మెల్యే



శిల్పచక్రపాణి రెడ్డి వారి మీద ఎన్నిసార్లు ధర్నా చేశారు, ఆ పోలీస్ శాఖ సంబంధించిన అధికారుల మీద ఎన్నిసార్లు ధర్నా చేశారు ఎన్ని ప్రెస్
మీట్ లు పెట్టారు కర్నూలు జిల్లాలో వైసిపి పార్టీ పెట్టిన ప్రతి మీటింగ్ కు హాజరై వైసిపి పార్టీనాయకులుగా చలామణి అయింది మీరు కాదా ఈరోజు గిరిజన సంఘమని చెప్పి చెప్పుకునే ఓ నాయకులారా నంద్యాల జిల్లా ఒక పెద్ద అధికారి మీద జిల్లా అధికారి మీద మీరు చేసినటువంటి విషయాలు కూడా మాకు తెలుసు ఎక్కడ ధర్నా చేశారు, అదేవిధంగా అనేకమంది గిరిజనులపై వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గిరిజనులపై అనేక దాడులు జరిగినాయి డాక్టర్ సుధాకర్ కరోనా సమయంలో రోడ్డు మీద పడేసి కొట్టినప్పుడు ఎక్కడ ధర్నా చేశారు, ఎక్కడ ఉన్నారు నేడు మా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మీద ఈ రకమైన ప్రకటనలు చేయడం ఎంతవరకు సబబు గిరిజనుల కోసం ప్రత్యేకమైన హాస్టల్ వసతి కొట్టాల చెరువు నందు ఉన్నటువంటి గిరిజనుల సమస్యలపై జిల్లా కలెక్టర్ ని కలిసి వారి సమస్యలను త్వరగా పరిష్కరించవలసిందిగా కోరడం జరిగింది, అదేవిధంగా నిన్న జరిగిన సంక్షేమ శాఖ మంత్రివర్యులు సంధ్యారాణి కి గిరిజన సమస్యలు వివరించి భూమి పూజ చేయడం కూడా జరిగినది ఇలా వెలుగోడు మండలంలో చెంచు గిరిజనులనకు ప్రత్యేకమైన హాస్టల్ కు భూమి పూజ చేసినారు, అదేవిధంగా పవిత్రమైన రాఖీ పండుగ నాడున గిరిజన మహిళలు అయినటువంటి చెంచు సోదరీమణులతో తన చేతికి రాఖీని కట్టించుకొని తనకు అభిమానాన్ని చాటుకున్న వ్యక్తి శ్రీశైలంలో ఐటీ డీఏ



పరిధిలో గల చెంచు సహోదరులను ఆదుకోవడానికి ఐటీ డీఏ పీవో ని సంబంధిత అధికారులను కలిసి వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరిన మా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఇలా శ్రీశైలం నియోజకవర్గం లో గిరిజనుల అభివృద్ధి పాటుపడుతున్నటువటి చెంచులు కాలనీలలో రోడ్లు వేయడం వారిని సమాజంలో అందరితో పాటు సగరువంగాబ్రతికే విధంగా తన వంతు సహాయం చేస్తున్నటువంటి సుగాలీలు తండాలలో మంచినీటి సౌకర్యం కోసం ఐదు లక్షల లీటర్లు మంచినీటి ట్యాంకు నిర్వహించబోతున్న మా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఎరుకల కాలనీలలో రోడ్లు భవనాలకు సంబంధించిన విషయాలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి ప్రతి కులాలకు మాశ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మీద మీరు నిందలు వేయడం ధర్నాలు చేస్తాము అని చెప్పడం ఎంతవరకు సబబు మీ గిరిజన ప్రజా సమైక్య సంఘమునకు పేరు మార్చుకొని వైసిపి పార్టీ గిరిజన సంఘం అని పెట్టుకోవాలని నేను కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దూమావత్ స్వామి నాయక్, నాయక్ ఎస్టి సెల్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీశైలం నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు డి నాగరాజు నాయక్, రవీంద్ర నాయక్, వెంకటేష్ నాయక్, రమేష్ నాయక్, నాగ స్వామి నాయక్, లలిత్ కుమార్ నాయక్, సురేష్ నాయక్, కే సురేష్ నాయక్, శివా నాయక్, నరస నాయక్, మాల శివకుమార్, విజయ్ నాయక్, జయదుర్గ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎంపీటీసీ మృతి కి నివాళులు అర్పించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి ఆగస్టు 22 (రిపబ్లిక్ న్యూస్)** గుత్తి మండలం బేతపల్లి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు మరియు మాజీ ఎంపీటీసీ బోయగిరి ప్రసాద్ అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది,ఈ విషయాన్ని తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుత్తి పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ బేతాపల్లి గ్రామానికి వెళ్లి మాజీ ఎంపిటిసి గిరి ప్రసాద్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పొన్న గ్రామంలో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు.



**పొన్న 22 ఆగస్టు (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** సిరికొండ మండలం పొన్న గ్రామంలో పొలాల అమావాస్య ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులందరూ వ్యవసాయ కుటుంబాలు కనుక రైతన్నలందరూ కలిసి ఎడ్లకు రంగు రంగుల పెయింటింగ్ వేసి అందంగా ముస్తాబు చేశారు. గ్రామంలో ఉన్న



హనుమాన్ మందిరం ముందరికి ఎడ్లను తీసుకువచ్చి హారతి ఇచ్చి, తలంబ్రాలు వేసి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేపించారు. అనంతరం గ్రామ పెద్దలు ప్రజలందరూ వాటిని ఆశీర్వదించారు. గ్రామంలో ఉన్న వ్యవసాయ కుటుంబాలు పిల్లలు పెద్దలు సుఖః సంతోషాలతో, పంటలు సమృద్ధిగా పండాలని పొలాల అమావాస్య సందర్భంగా భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న స్త్రీలు పురుషులు పిల్లలు పెద్దలు మతాలకు అతీతంగా అందరూ వచ్చి ఈ వేడుకలో పాల్గొన్నారు.

# 184 కోట్లతో పట్టణానికి శాశ్వత తాగునీటి పరిష్కారం

## కేంద్ర ప్రభుత్వ నిధులతో క్రీడా మైదానం నిర్మిస్తాం -పట్టణ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

## గత వైసీపీ నాయకుల అరాచక పాలనతో భారీ భూ కబ్జాలు -ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 22, (రిపబ్లిక్ న్యూస్):** కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు అరాచక పాలనతో ఎక్కడపడితే అక్కడ భూములు కబ్జాలు చేశారని మండిపడ్డారు. అనంతరం భూములను ఆక్రమించడమే కాకుండా ఒక్కో స్థలాన్ని ఇద్దరికీ, ముగ్గురికి అమ్ముకున్నారని అలాంటి వారిని దూరంగా పెట్టాల్సిన బాధ్యత మనందరిపైన ఉంటుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధి 2047ను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ పై సలహాలు, సూచనలు తెలుసుకునేందుకు నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ కబ్జాలు ఆక్రమణలు చేసే వారిపై దృష్టిలో పెట్టుకుని వారిని అడ్డుకోవాలన్నారు. ముఖ్యంగా పట్టణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎవరు అయినా సూచనలు చేయవచ్చన్నారు. పట్టణంలో క్రీడా మైదానం కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం 184 కోట్లతో పట్టణానికి శాశ్వత తాగునీటి



పరిష్కారం చేస్తామన్నారు. పట్టణంలో ఇంటర్నల్ రహదారులతో పాటు ప్రధాన రహదారులు ఔటర్ రింగ్ రోడ్డులు ఏర్పాటు అవసరముందని తెలియజేశారు. 2047 దృష్టిలో పెట్టుకుని పట్టణ ప్రణాళికలు తయారు చేస్తుస్తున్నామని, 2012లో మున్సిపాలిటీగా మారిన అప్పటి పంచాయతీ రోడ్డులే నేటికీ వాటినే వినియోగిస్తున్నామని తెలిపారు. వైసీపీ నాయకులు పట్టణ అభివృద్ధిని ఐదేళ్లు పట్టించుకోకుండా ఎన్నికల ముందు సీసీ రోడ్లు అడ్డదిడ్డంగా వేసి వదిలేశారన్నారు. వరదలు వచ్చినప్పుడు సంబంధిత అధికారులను పిలిచి మాట్లాడితే డ్రైనేజీ వేయాల్సిందని కానీ అక్రమణలు కారణంగా వేయలేదని తెలిపారన్నారు. వ్యాపారస్థులను పిలిచి మాట్లాడితే స్వచ్ఛందంగా ఒప్పుకుని నేడు డ్రైనేజి పనులు ముగింపు దశకు వచ్చాయన్నారు. పట్టణంలో అభివృద్ధి కుంటుబడి వివిధ రోడ్లు లేక అస్తవ్యస్తంగా వదిలేసారన్నారు. ఇదే విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్ళామని పురపాలక సంఘం మాస్టర్ ప్లాన్ పై ఎలాంటి అపోహలు ఉండకూడదని అందరిని పిలిచి వారి అభిప్రాయాలు తీసుకున్నారన్నారు. శ్రీరామిరెడ్డి కార్మికులకు రెండేళ్ల జీతాలు కూటమి ప్రభుత్వం వచ్చాక 25 కోట్లు అందించామన్నారు. కేవలం వైసీపీ కాంట్రాక్టర్ కార్మికులను రెచ్చగొట్టి రెండు నెలలు ధర్నాలు చేయించారు. అయితే ఇక ముందు ఎలాంటి ఇబ్బంది లేకుండా 184 కోట్లతో ఇంటింటికి కుళాయి వేయించి ప్రతి రోజు నీళ్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కేటాయించారన్నారు. ముందు చూపుతో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనసాగేలా చూడాల్సిన బాధ్యత అందరిది అని తెలియజేశారు.

# మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన సందర్భంగా గుత్తిలో ప్రత్యేక పూజలు




**గుత్తి ఆగస్టు 22 (రిపబ్లిక్ న్యూస్)** గుత్తి చిరంజీవి యువత ఆధ్వర్యంలో గుంతకల్ రోడ్డు చెరువు కట్ట ఆంజనేయ స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు చిరంజీవి అన్నయ్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవితాల్లో మరింతమైన ఉన్నతమైన స్థాయికి ఎదగాలని మనసారా భగవంతుని కోరుకుంటూ అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అఖిల భారత చిరంజీవి యువత అనంతపురం జిల్లా అధ్యక్షులు పాటిలు సురేష్ రాష్ట్ర రామ్ చరణ్ తేజ్ యువశక్తి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య సీనియర్ అభిమానులు చిన్న వెంకటేష్ అశ్వ నాగప్ప వెంకటపతి నాయుడు మిద్దె ఓబులేష్ కుళాయిప్ప రంగా వెంకటేష్ మురళి నాయక్ వంశీ హరి సాయి షేక్షావలి మరియు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కృష్ణుడి దేవాలయ భూమి పూజ





**శ్రీ సత్యసాయి ప్రతినిధి, ఆగస్టు 22, (రిపబ్లిక్ న్యూస్):** కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమందేపల్లిలోని నక్కలగుట్ట దగ్గర జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రివ సవితమ్మ, హిందూపురం ఎంపీ బికె పార్థసారథి, కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ తదితరులు శ్రీకృష్ణ గుడి నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ కృష్ణుడి దేవాలయం నిర్మాణానికి స్థలం కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గుడి నిర్మాణం కోసం పెద్దఎత్తున భక్తులు విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదవ సోదరులందరు సమిష్టిగా పనిచేసి కూటమి తరపున ఎమ్మెల్యేలను, ఎంపిలను గెలిపించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం లాంటి అన్ని హామీలను నెరవేర్చిందని తెలియజేశారు. అనంతరం రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమ పాలనకు కట్టుబడి పనిచేస్తుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండలం యాదవ సోదరులు సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కేంద్ర నిధుల కేటాయింపు ప్రాజెక్టుల అంశాలపై చర్చ






**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 22,(రిపబ్లిక్ న్యూస్ న్యూస్)** న్యూఢిల్లీలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, ఎదుర్కొంటున్న సవాళ్లు, రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన కేంద్ర నిధుల కేటాయింపు ముఖ్యమైన ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో పలువురు పార్లమెంట్ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# అంధకారంలో నందిగామ కకులయ్య వీధి

## . ఇలా చాలా వీధుల్లో ఇదే పరిస్థితి పట్టించుకోని అధికారులు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ లోని కకులయ్య వీధి అలాగే చాలా వీధుల్లో వీధిదీపాలు సరిగా లేవు ఉంటే వెలగటం లేదు స్కూలుకు వెళ్లే విధుల్లో రాత్రి 7.30ని.ల నుండి కరెంట్ లేదు రాత్రి పూట కరెంట్ లేకపోవడంతో వీధుల్లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. స్కూళ్ళ నుండి వెళ్లే పిల్లలకు అలాగే పెద్దలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాగే అసాంగిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. దొంగల భయం ఇలా చాలా ఎదురవుతున్నాయి. కావున అధికారులు రాత్రిపూట హడావుడి లేకుండా సైలెంట్ గా గోప్యంగా నగరంలోని అన్నీ వీధులలో పరిశీలించి ఒక బుక్ లో రాసుకుని అవన్నీ సరిచేయగలరని అధికారులును నాయకులను ప్రజలు విన్నవించుకుంటున్నారు. కావున ప్రజలు కరెంటు వారికి విన్నవించుకుంటున్నారు రాత్రుళ్ళు వీధిదీపాలు తీయవద్దు అని కోరుతున్నారు.



# కె.డి.సి.సి. బ్యాంకును ప్రారంభించిన మంత్రికొలుసు పార్థసారధి

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)**
చాట్రాయి మండలం, చాట్రాయి గ్రామంలో సుమారు, రూ.96.7 లక్షలతో నిర్మించిన, కె. డి.సి.సి. బ్యాంకును రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు కలిసి ప్రారంభించిన మాజీ మంత్రి %ఖణజజ% బ్యాంక్ చైర్మన్ %చీ=% జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్.



# దివ్యాంగులతో కలెక్టరేట్ దిగ్బంధనం

**ప్రభుత్వానికి వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత అల్టిమేటం**

**ఏడాదిలో రాష్ట్ర వ్యాప్తంగా 4.15 లక్షల పింఛన్ల కోత**

**తాజాగా జిల్లాలో 9601 దివ్యాంగుల పింఛన్ల తొలగింపు**

**సెప్టెంబర్‌లో పింఛన్లు పునరుద్ధరించి పంపిణీ చేయాలి**

**లేనిపక్షంలో దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులతో ఆందోళన**

**మానవత్వం లేని ప్రభుత్వమిది..చంద్రబాబు విశ్వాసఘాతకుడు**



**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 22 ,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అల్టిమేటం జారీ చేశారు. పెద్ద ఎత్తున దివ్యాంగుల పింఛన్లను తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలగించిన దివ్యాంగుల పింఛన్లను తక్షణం పునరుద్ధరించి సెప్టెంబర్ నెలలో పంపిణీ చేయకుంటే దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి అనంతపురం కలెక్టరేట్‌ను దిగ్బంధం చేస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ ప్రభుత్వం అయినా సంక్షేమానికి పెద్దపీట వేయాలన్నారు. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అర్హులందరికీ శాచ్యురేషన్ పద్ధతిలో సంక్షేమ పథకాలను అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దివ్యాంగులు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతూ మంచానికే పరిమితం అయిన వారికి పింఛన్లు అందించారన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు కూడా వాటిని కొనసాగించాయని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 2019 నాటికి 30 లక్షల మందికి మాత్రమే అన్ని రకాల పింఛన్లు అందేవన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల్లో 21 కేటగిరీలుగా గుర్తించి పింఛన్ అందించారన్నారు. 2024 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 66.34 లక్షల మందికి పింఛన్లు అందేవని తెలిపారు. వైసీపీ హయాంలో ఏటా జనవరి, జూన్ మాసాల్లో అర్హులందరికీ కొత్త పింఛన్లు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. గత ఎన్నికల సమయంలో కూటమి పార్టీల నాయకులు సంక్షేమాన్ని ఎక్కువగా అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. పింఛన్ల మొత్తాన్ని పెంచుతామని చెప్పి అధికారంలోకి రాగానే నాలుగు నెలలు మాత్రమే పింఛన్లు సక్రమంగా పంపిణీ చేశారన్నారు. ఆ తర్వాత పింఛన్లలో కోతలు ప్రారంభించారని తెలిపారు. గడిచిన 14 నెలల వ్యవధిలోనే ఏకంగా 4.15 లక్షల మంది పింఛన్లకు కోత పెట్టారని మండిపడ్డారు. ఏళ్ల తరబడి పింఛన్లు పొందుతున్న వారిని కూడా అనర్హులుగా చెప్పడం ఏంటని ప్రశ్నించారు. రీ వెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులు, మంచంపై నుంచి కిందకు దిగి నిలబడలేని వారిని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో 8 లక్షల మంది దివ్యాంగులకు పింఛన్లు అందిస్తుంటే అందులో 2 లక్షల మందికి కోత పెట్టారన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి పింఛన్లు రావని నోటీసులు ఇస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అనంతపురం జిల్లాలో 19 వేల పింఛన్లు తొలగించారని, తాజాగా 9601 దివ్యాంగుల పింఛన్లు తొలగించారని తెలిపారు. వీటికి తోడు వైకల్యశాతం తగ్గించేందుకు 2314 మంది పింఛన్‌దారులకు కూడా నోటీసులు ఇచ్చారన్నారు. ఒక్క అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలోనే 1008 మంది దివ్యాంగులకు నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఇది చాలా దారుణమని, ప్రభుత్వం దివ్యాంగుల పట్ల మానవత్వంతో వ్యవహరించడం లేదని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం విశ్వాసఘాతుకానికి పాల్పడిందని మండిపడ్డారు. దివ్యాంగులు మాట్లాడలేరు.. కదల్లేరు.. పోరాడలేరు అని అనుకుంటున్నారేమో.. వాళ్ల తరపున వైసీపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం తప్పులు సరిదిద్దుకుని దివ్యాంగులకు పింఛన్ పునరుద్ధరించి సెప్టెంబర్ 1వ తేదీన పంపిణీ చేయకపోతే అనంతపురం కలెక్టరేట్‌ను దిగ్బంధం చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నోటీసులు అందుకున్న దివ్యాంగులు చివరకు ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్నారని, గురువారం అనంతపురం కలెక్టరేట్ వద్ద ఓ దివ్యాంగుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించారని తెలిపారు. బాధితులందరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

### ఇది కోతల ప్రభుత్వం

చంద్రబాబు సీఎం అయ్యాక సంక్షేమ పథకాల్లో కోతలు పెట్టడమే పనిగా పెట్టుకున్నారని అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకం కింద 7 లక్షల మంది రైతులకు కోత పెట్టారన్నారు. తల్లికి వందనం పథకంలో 20 లక్షల మంది అర్హులకు ఆర్థిక సాయం అందలేదని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్లలోనూ కోతలు పెట్టారని గుర్తు చేశారు. ఇది కోతల ప్రభుత్వంగా మారిపోయిందని చెప్పారు. కేవలం సంపాదనే పరమావధిగా ప్రజాప్రతినిధులు వెళ్తున్నారని, చంద్రబాబు అమరావతికి మాత్రమే పరిమితం అవుతున్నారన్నారు. దివ్యాంగులకు సంబంధించి గతంలోనే వైద్యులు వికలత్వ శాతాన్ని ధ్రువీకరించారని కానీ ఇప్పుడు మళ్లీ నోటీసులు ఇచ్చి వైకల్య ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకోవాలని చెబుతుండడంతో దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇదే సమయంలో గతంలో 80 శాతం, 90 శాతం వైకల్యం ఉన్న వారికి ఇప్పుడు 40 శాతం కంటే తక్కువగా ఇస్తున్నారన్నారు. ప్రభుత్వం వైద్యులపై ఒత్తిడి తెస్తుండడం వల్లే ఇదంతా జరుగుతోందని తెలిపారు. ప్రతి నెలా చంద్రబాబు పింఛన్లు పంపిణీ చేయడానికి ఒక్కో ప్రాంతానికి వెళ్తున్నారని, ఈ సందర్భంగా చేస్తున్న ఖర్చును తగ్గించుకుంటే అర్హులందరికీ పింఛన్లు ఇవ్వచ్చని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలకు కోత పెడితే సహించేది లేదని స్పష్టం చేశారు.

# పెన్షన్ తొలగింపు పై లబ్దిదారులెవరూ ఆందోళన చెందవద్దు

## అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా పెన్షన్ మంజూరు చేస్తాం - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి

**శ్రీ సత్య సాయి ప్రతినిధి, ఆగస్టు 22, (రిపబ్లిక్ న్యూస్):** అర్హత కలిగిన ఏ లబ్ధిదారునికి పెన్షన్ ఆగిపోదని ప్రతి ఒక్క లబ్ధిదారునికి కూటమి ప్రభుత్వం పెన్షన్ అందజేస్తుందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు. ప్రభుత్వ అధికారుల రీ వెరిఫికేషన్ లో కొంతమంది లబ్ధిదారుల పింఛన్ రద్దు అయినట్లు ఆందోళన చెందుతున్న విషయాన్ని స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. సదరం మెడికల్ క్యాంపు
రీ వెరిఫికేషన్ లో పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు 1210 పెన్షన్లు రద్దు అయినట్లు అధికారులు ప్రకటించారన్నారు. అయితే ఇందులో అర్హులైనా లబ్ధిదారులకు ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూడాలని ప్రతినెల పెన్షన్ అందరికీ తప్పకుండా అందజేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో అర్హుల పెన్షన్లు రద్దు అయినట్లు ప్రజల నుంచి ఫిర్యాదు రాకూడదని అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర ఆదేశించారు.
వైసీపీ ప్రభుత్వ హయంలో ఎక్కువ మంది ఫేక్ మెడికల్ సర్టిఫికెట్లతో చాలా మంది ఎక్కువ పెన్షన్లు పొందుతున్నారని ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం పై ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వ అధికారులతో పెన్షన్ల పై ఈ రీ వెరిఫికేషన్



కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అయితే ఈ వెరిఫికేషన్ లో అధికారుల కొన్ని లోపాల వల్ల అర్హులకు కొంత అన్యాయం జరిగివుండవచ్చునని విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం వెంటనే విచారణ చేసి అర్హులైన లబ్ధిదారులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సూచించినట్లు తెలిపారు. రద్దు అయిన పెన్షన్ల లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులు ఇచ్చిన నోటీసులు కూడా వెనక్కు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇందులో దివ్యాంగులు, ఇతరుల పెన్షన్ సాంకేతిక కారణాల వల్ల అధికారులు తొలగించి ఉంటే తప్పకుండా ఆ పెన్షన్లు మంజూరు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం అధికారులకు సూచించినట్లు వెల్లడించారు. అర్హులైన వారి పెన్షన్ ను అధికారులు రీ వెరిఫికేషన్ లో తొలగించి ఉంటే అలాంటి గ్రామీణ ప్రాంతంలోని లబ్ధిదారులు వెంటనే స్థానిక ఎంపీడీవో వద్దకు వెళ్లి తిరిగి అప్లై చేసుకోవచ్చని అని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం పుట్టపర్తి మున్సిపాలిటీకి చెందిన వారు అయితే పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలో అర్హులై ఉండి పెన్షన్లు తొలగించి ఉంటే అలాంటి వారిని వెంటనే గుర్తించి సంబంధిత ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకుంటే వెంటనే వారికి పెన్షన్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి తెలిపారు. అధికారుల రీ వెరిఫికేషన్ లో పెన్షన్ల తొలగింపు విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,మంత్రి నారా లోకేష్ స్పందించి అర్హులకు అన్యాయం జరగకుండా వచ్చే నెలలో పెన్షన్ మంజూరు అయ్యేలా చూస్తామని సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అర్హులైన లబ్ధిదారులకు తప్పకుండా పెన్షన్లు మంజూరు చేస్తామని ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బాధిత పెన్షన్ లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు.

## సచివాలయంలో ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబుకు పాణ్యం సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే



**పాణ్యం,ప్రతినిధి ఆగస్టు,22,(ప్రజా రిపబ్లిక్ న్యూస్,)** అమరావతి సచివాలయంలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రధాన సమస్యల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మత్తులకు నిధులు కేటాయించినందుకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. అలాగే అలగనూర్ రిజర్వాయర్ మరమ్మత్తులకు, కల్లూరు అర్బన్ 16 వార్డ్ లకు ప్రకటించిన 50 కోట్ల నిధులు కూడా వెంటనే విడుదల చేయాలని, అలాగే ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌లో డ్రోన్, సెమికండక్టర్, ఈవీ పరిశ్రమల ఏర్పాటుకు సహకారం మరియు పాణ్యం నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీఎం కు వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తులపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. పాణ్యం నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో వినతిపత్రం అందజేత



**రాయికల్ రురల్ ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ఎంపీడీఓ గారి వినతి పత్రం అందజేశారు విషయం ఏమిటంటే ప్రభుత్వం నుంచి మంజూరైన %జ== ాజ%-సబ్ ప్లాన్ %జు+ూ% పనులను చేయుటకు గ్రామసభ లేకుండా వివిధ వ్యక్తులకు పనులు అప్పగిస్తున్నారని సమాచారం మేరకు ఎంపీడీవో గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఏ పనిని ఎవరికి అప్పగించాలనే విషయంపై గ్రామసభ నిర్వహించి గ్రామసభలో ఆమోదం తెలిపిన వ్యక్తికి మాత్రమే అట్టి పనిని చేయుటకు అర్హుడుగా భావించి తీర్మానం చేసిన తర్వాతనే ఆ వ్యక్తికి పని అప్పజెప్పాలి కానీ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఎవరికి నచ్చిన వ్యక్తి ఉంటే వారికి ఇవ్వడం జరుగుతుంది అని అలా చేస్తే బాధ్యతరాహిత్యం కింద వస్తుందని తెలియజేసుకుంటూ గ్రామసభల తీర్మానం ప్రకారమే పనులు అప్పగించాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం అయినది


## 1కోటి30 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్






**రాయికల్ రురల్ ఆగష్టు 22 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలం లో పల్లెల్లో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఆలూరు,వీరాపూర్,ధర్మాజీ పెట్,తాట్లవాయి, దావన్ పల్లి,వస్తాపూర్,చింతలూరు,బోర్నపల్లి గ్రామాల్లో 1 కోటి 30 లక్షలతో సీసీ రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .అనంతరం పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు, ఎక్కువ పని దినాలు ఉన్న ఉపాధి హామీ కూలీలను సత్కరించారు.
రాయికల్ మండలం ధర్మాజి పేట్ లో మ్యాకల సరస్వతి రాజిరెడ్డి గార్ల ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ పనులను పరిశీలించారు.వస్తాపూర్ గ్రామానికి చెందిన రామావత్ లత మోతీలాల్ గార్ల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్
ఈ కార్యక్రమంలో మండల,గ్రామ నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసిన కూలీలకు సన్మానం




**రాయికల్ రురల్ ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండల్ కేంద్రంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా,రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పథకంలో వందరోజుల పనిని విజయవంతంగా పూర్తి చేసిన కూలీలకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎనుగంటి లింగారెడ్డి, వికలాంగుల జాబితాకు చెందిన లక్ష్మి,నర్సరీలో వన సేవగా కృషి చేసిన మల్లయ్య, అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది కండ్లపెల్లి బాజయ్య లకు గ్రామ సభ వేదికగా ఘనంగా సన్మానం చేశారు.గ్రామస్థులు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ, కూలీల శ్రమతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మహేష్ బెజ్జంకి మోహన్ జకిలేటి హరీష్ రావు ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజరెడ్డి ఆధ్వర్యంలో పనుల జాతర



**రాయికల్ రురల్ ఆగష్టు 22 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలం లో మైతపూర్ గ్రామంలో పల్లెల్లో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మైతపూర్ గ్రామంలో సీసీ రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులు సక్రమంగా చేసే విదంగా జగిత్యాల జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజరెడ్డి గారు మాట్లాడుతూ .అనంతరం పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు, ఎక్కువ పని దినాలు ఉన్న ఉపాధి హామీ కూలీలను సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకూలు గ్రామ నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల మహిళలకు స్త్రీ నిధి రుణాలు అందజేత

**సామాన్య మహిళలకు బ్యాంకు రుణాలు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషి ఫలితమే**

**మండలంలో 513మందికి 4.46కోట్ల రుణాలు అందజేత**

**రుణం తీసుకున్న ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలి**

**స్త్రీ నిధి రుణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**



**అనంతపురం రాప్తాడు, ఆగస్టు 22, (రిపబ్లిక్ న్యూస్):** సామాన్య మహిళలను నమ్మి బ్యాంకులు కోట్ల రూపాయలు నిధులు ఇస్తున్నాయంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన కృషి ఫలితమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అన్నారు. మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆమె స్త్రీ నిధి రుణాలు అందజేశారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఒక పండుగ వాతావరణంలో ఈ రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏతో పాటు వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండలంలోని 513మంది స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.4.46కోట్ల రుణాలకు సంబంధించిన మెగా చెక్కును ఎమ్మెల్యే సునీతమ్మ మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళను తమ కాళ్ల మీద తాము నిలబడటమే కాకుండా కుటుంబాల్ని పోషించే స్థాయికి తీసుకొచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబేనన్నారు. ఆ రోజు ఆయన డ్వాక్రా సంఘాలను తీసుకుని రాకపోతే మహిళల పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. ఈ రోజు మహిళలు స్వయంగా వ్యాపారంతో పాటు ఇతర వాటిలో రాణిస్తున్నారన్నారు. ఎవరికైనా బ్యాంకులు రుణాలు ఇవ్వాలంటే అంత తొందరగా నమ్మరని కానీ డ్వాక్రా సంఘాలకు ఏమాత్రం ఆలోచించకుండా కోట్ల రూపాయలు రుణాలు ఇస్తున్నారన్నారు. ప్రస్తుతం రుణం తీసుకున్న ప్రతి మహిళ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతే కాకుండా క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. గ్రూపులు ఎక్కడా డీఫాల్ట్ లో పడకుండా చూసుకోవాలన్నారు. ఇప్పుడు రూ.4.46కోట్ల రుణాలు తీసుకున్నారని ఇది 20 కోట్లకు చేరేలా మహిళలు రాణించాలన్నారు. మహిళల కోసం ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోందని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు వంటివి అందిస్తున్నామన్నారు. తాజాగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కూడా కల్పించారన్నారు. దీనిపై ప్రతి మహిళ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. త్వరలోనే ఆడబిడ్డ నిధి పథకం కూడా అమలవుతుందని ఇందుకు సంబంధించిన సర్వే కూడా జరుగుతోందన్నారు. అనంతరం 50 ఏళ్లకే పింఛన్ ఇచ్చే పథకం కూడా అమలు చేస్తారని ఎమ్మెల్యే సునీతమ్మ స్పష్టం చేశారు. అనంతరం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వివిధ సమస్యల పరిష్కారంపై అధికారులు నాయకులతో సమావేశమయ్యారు.

# ఎరువుల కేటాయింపులో కేంద్రం నిర్లక్ష్యం

**ఇద్దరు కేంద్ర మంత్రులు వున్నా ఫలితం శూన్యం**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,ధర్మారంఆగష్టు 22 (రిపబ్లిక్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించారు.మొదటగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన లు చేశారు ఈ సందర్భంగా విలేకరుల తో మాట్లాడుతూ తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియాను తెప్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ధ్వజమెత్తారు. ఇద్దరు మంత్రుల వలన రైతులకు జరిగిన మేలు ఏమీ లేదని ఆయన విమర్శించారు. ఎక్కడికి వెళ్ళినా మతం పేరుతో జైశ్రీరామ్ అని జపించే కేంద్రమంత్రి బండి సంజయ్ మాత్రం రైతులు సరిపడా యూరియా లేకపోవడంతో వారు అరిగోస పడుతున్నా ఆయన మాత్రం పట్టించుకోవడంలేదని లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. తీరా తమ ప్రభుత్వంపైనే కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి మాత్రం యూరియా విషయంలో పనికిరాని ఆరోపణలు చేస్తూ రైతులను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు రైతుల మద్దతుతో ఎన్నుకోబడిన తమ ప్రభుత్వం అదే రైతులకు అన్ని విధాలుగా సహాయపడాలని ముఖ్యంగా యూరియా సరిపడా అందించాలని సంకల్పం తమకు ఉంటుందని విషయాన్ని కేంద్ర మంత్రులు గమనించాలని ఆయన హితవు పలికారు. తమ ప్రభుత్వం పూర్తిగా రైతులకు అండగా ఉంటుందని విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటాను కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకురావడంలో ఇద్దరు కేంద్ర మంత్రులు పూర్తిగా విఫలమైనారని ఆయన విమర్శించారు. రైతులపై ఆ ఇద్దరు మంత్రులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రాష్ట్రానికి రావలసిన యూరియా వాటాను తెప్పించాలని లక్ష్మణ్ కుమార్ వారికి సూచించారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాదులో ఉండి మాట్లాడడం కాకుండా పల్లెలకు వచ్చి రైతుల పరిస్థితిని గమనిస్తే వారి కష్టాలు తెలుస్తాయని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ నుంచి సరిపడ యూరియా తెప్పించి రైతుల ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం పత్తిపాక సింగిల్ విండో చైర్మెన్ నోముల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరగా, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు తర్వాత ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో, 12 లక్షల ఎన్.ఆర్.ఈ.జీస్ నిధులతో నిర్మించనున్న అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేసారు.అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 20 లక్షల వ్యయంతో, నూతన డార్మేటరి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు విద్యార్థులు ఉపాధ్యాయుల తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు డార్మెంటరీ గదుల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడక అన్నం మెత్తగా అవుతుందని మంత్రికి విద్యార్థులు వివరించారు వెంటనే స్పందించడం మంత్రి జిల్లా అధికారులతో మాట్లాడి సన్నబియ్యాన్ని సరాపర చేయాలని ఆదేశించారు విద్యార్థులకు అందించే భోజన నాణ్యత విషయంలో ఎక్కడ నిర్లక్ష్యం వహించరాదని సిబ్బంది దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఏఎంసీ చైర్మన్ రూపుల నాయక్ వైస్ చైర్మన్ అరిగెల లింగయ్య కొత్త నరసింహులు కొడారి అంజన్న ప్రదీప్ రెడ్డి కాడే సూర్యనారాయణ పాలకుర్తి రాజేశం జంగ మహేందర్ అజయ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గంధం మహిపాల్ జనగామ తిరుపతి కా%శీ%పల్లి రాజేశం యూత్ అధ్యక్షుడు సోగాల తిరుపతి ఓడ్నాల శంకరయ్య తోడేటి రాజలింగయ్య కట్ట రమేష్ ఐరిపల్లి శ్రీనివాస్ కంసాని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు



## కళ్యాణ రామచంద్రస్వామి దేవస్థానంలో సామూహిక వరలక్ష్మి వ్రతం

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు 22( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవస్థానం లో చివరి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వర మహాలక్ష్మి సిద్ధి ధాత్రి అవతారంలో యున్న అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని సామూహిక వరలక్ష్మి వ్రతం చేశారు. ప్రతి ఇంటికి వాయినాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ వ్రతంలో మహిళ భక్తులు అధిక సంఖ్యలో వ్రత పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కుంభార్ కార్ అరుణ్, గౌరవ అధ్యక్షులు తిరుణహరి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్, బజరంగ్ దళ్ మండల్ కన్వీనర్ ఎనగందుల రమేష్, విశ్వ హిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు అంకం సతీష్, రాకేష్, మనిచరణ్, అజయ్, రాజు, సమాల అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ సిటీ వైడ్ చిరంజీవి యువసేన అధ్యక్షుడు పులిచేరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా చిరంజీవి 70 వ జన్మదినం శుక్రవారం వేడుకలు



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)**భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, జనసేన కృష్ణా పెన్నా రీజనల్ కోఆర్డినేటర్ మల్లెపు విజయలక్ష్మి కూటమి నేతలతో కలిసి పాల్గొని కేక్ కట్ చేశారు.సిటీ వైడ్ చిరంజీవి యువసేన అధ్యక్షుడు పులిచేరి రమేష్ మాట్లాడుతూ చిరంజీవి స్థాపించిన ఐ బ్యాంకు, బ్లడ్ బ్యాంకులు తనలోని మానవత్వానికి నిదర్శనమని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ 3 వేలు చొప్పున 9 వేల ప్రోత్సాహకాన్ని అందించారు. చిరంజీవి కి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పులి చేరి రమేష్ కోరారు. ఈ కార్యక్రమం లో కూటమి నేతలు మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య,పేటేటి నాంచారయ్య, లింగం శివప్రసాద్, బాదర్ల శివ, పోలిశెట్టి శివ, వేవిన నాగరాజు, పల్లంటి అది, బావిశెట్టి శ్రీనివాస్, ఆకుల రవిశంకర్, అడ్డగిరి పుల్లారావు, పైలా సురేష్, అవ్వారు బుల్లబ్బాయి, కోలపల్లి గణేష్, పచ్చిపులుసు శివప్రసాద్, నున్న కృష్ణ ఆకారపు విజయ్ కుమారి, దేవిన హరిప్రసాద్ బంటుపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక రంగంలో గణనీయమైన ప్రగతి సాధించిన కర్నూలుజిల్లా

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 22( రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా పారిశ్రామికంగా గణనీయమైన ప్రగతి సాధిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం కర్నూలు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో బిజినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్ -2024 కు సంబంధించి పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు హబ్ లో 5 వేల ఎకరాల్లో జైరాజ్ ఇస్పాత్, రిలయన్స్, అగస్త్యా, డ్రోన్స్ హబ్ తదితర కంపెనీలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.ఈ పరిశ్రమల ద్వారా వేల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. పారిశ్రామిక హబ్ కు నీటి సరఫరా పనులు కూడా 80 శాతం పూర్తయ్యాయని, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా మంత్రి టి.జి.భరత్ పరిశ్రమల శాఖకు మంత్రిగా ఉన్నందున, వారి కృషి వల్ల కూడా జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి సాధ్యమవుతోందని కలెక్టర్ తెలిపారు..సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వేగంగా అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. రెవెన్యూ, ఎలక్ట్రికల్, బాయిలర్స్, పొల్యూషన్ కంట్రోల్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, లేబర్, అగ్నిమాపక శాఖ తదితర 18 శాఖలకు సంబంధించి గడువు లోపు అనుమతులు మంజూరుచేస్తున్నామని తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా అనేక చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. బిజినెస్ రీఫార్మ్ యాక్షన్ ప్లాన్ 20 24 కు సంబంధించి 435 రికమండేషన్స్ తో కేంద్ర ప్రభుత్వ సంస్థ డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఇండస్ట్రీ మరియు ఇంటర్నల్ ట్రేడ్( డి పి ఐ ఐటి) వారి ద్వారా ఫీడ్బ్యాక్ సర్వే నిర్వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వ సేవలను పొందుతున్న పారిశ్రామిక సంస్థలు ఫోన్, ఐ వి ఆర్ ఎస్, వాట్సప్ తదితర పద్ధతుల ద్వారా అడిగే ప్రశ్నలకు తమ ఫీడ్ బ్యాక్ ను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు.
సమావేశంలో జిఎం ఇండస్ట్రీస్ జవహర్ బాబు, డిప్యూటీ డైరెక్టర్ హరినాథ్ రెడ్డి (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, విజయవాడ) ఆధ్వర్యంలో ప్రసంజిత్ దేబ్ %ఖ్రూవీ+% కన్సల్టెంట్ పరిశ్రమలు నెలకొల్పడానికి సింగిల్ డెస్క్ పోర్టల్ ను ఏ విధంగా వినియోగించుకోవాలి, ఈజ్ ఎఫ్ డూయింగ్ బిజినెస్ ఫీడ్బ్యాక్ ను ఏ విధంగా ఇవ్వాలి అన్న విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పారిశ్రామికవేత్తలకు వివరించారు. సమావేశంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, డిడి గ్రౌండ్ వాటర్ శ్రీనివాసులు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, జైరాజ్ ఇస్పాత్, జియో మైసూర్, రిలయన్స్, అగస్త్యా తదితర పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు, పొల్యూషన్ కంట్రోల్, అగ్నిమాపక, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు హాజరయ్యారు.

# కలెక్టర్ ను కలిసిన ఫోటోగ్రాఫర్లు..



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 22(రిపబ్లిక్ న్యూస్)**
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కల్లూరు ఫోటో మరియు వీడియోగ్రఫీ అసోసియేషన్ తరపున కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ను సత్కరించారు. 13 ఏళ్లుగా కల్లూరు లో మానసిక దివ్యాంగులకు ఫోటోగ్రఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్.కే బాష ఫింక్షన్లు పంపిణీ చేస్తున్నామని వారు కలెక్టర్ కు తెలియజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ సేవాఈకార్యక్రమంలో కార్యక్రమాలు చేస్తున్న ఫోటోగ్రాఫర్లను అభినందించారు. ఈకార్యక్రమంలోఎస్ కే. భాష, విశ్వనాథం, మల్లికార్జున, సుధాకర్, శ్రీను, సురేష్, అంజి, జానీ భాష, ఆంజనేయులు, యోగి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 22(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు నగరంలో వచ్చే నెల 4న నిర్వహించనున్న గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మున్సిపల్తో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి వినాయక ఘాట్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మునుపటి కంటే మెరుగ్గా ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇతర శాఖల అధికారులతో మున్సిపల్ సిబ్బంది సమన్వయం చేసుకుని, త్వరగా పనులు ప్రారంభించాలని సూచించారు. కెసి కెనాల్కు మరమ్మత్తు పనులు, ఘాట్కు పెయింటింగ్, వేదిక, సౌండ్ సిస్టం, క్రేన్లు, గజ ఈతగాళ్ళ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పారిశుద్ధ్యం, రహదారులపై ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టాలని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సలహా, సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని, గతంలో జరిగిన చిన్నపాటి పొరపాట్లు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో రవికుమార్, డిఎస్పీ బాబు రాజేంద్ర ప్రసాద్, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈ గంగాధర్, ఏఈ భాను ప్రకాష్, ఖాసిం, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సిఐలు శేషయ్య, హేమంత్ కుమార్ రెడ్డి, నాగరాజ రావు, పార్థసారథి, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, శంకరయ్య, ఆర్ %ఓ% బి డిఈ ఫణిరాం, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వేణుగోపాల్ గోరంట్ల రమణ, రంగస్వామి గిరిరాజ్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆదోనిలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి

## నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయుడు డిమాండ్.



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 22 (రిపబ్లిక్ న్యూస్)**
ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సెస్-నర్సింగ్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయుడు మాట్లాడుతూ,ఆదోనిలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ఆదోని డివిజన్ అధ్యక్షులు ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ,ప్రభుత్వ మెడికల్ కాలేజీ ను ఆదోని కి దూరం చేస్తూ భవిష్యత్తులో కొన్ని తరాలు పేదలకు అందాల్సిన వైద్యాన్ని ప్రైవేటు చేతుల్లోకి పెడుతున్నారు.కొన్నేళ్ళ కల ప్రభుత్వ వైద్య కళాశాల దాన్ని నిర్మించి పేదలకు రాబోయే తరాలకు గొప్ప వైద్య సేవలను నాంది పలుకుతుంది అన్నారు.2024-2025 లో అక్కడ తరగతులు ప్రారంభం అవ్వాలని %ఊహ్యుంచి% -2 లో నిర్మిస్తున్న 5 మెడికల్ కళాశాలలో ఆదోని ఒక్కటి కూటమి ప్రభుత్వం వచ్చాక దాని నిర్మాణం ఆగిపోయింది,దాన్ని ప్రైవేటు పరం చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.పేద,మధ్యతరగతి పిల్లలకు వైద్య విద్యా ను దూరం చేస్తూ,ప్రజలకు అందాల్సిన వైద్యాన్ని ప్రైవేటు చేతుల్లో పెడితే జరిగే నష్టం,భారం ప్రజల మీద పడుతుంది.ప్రభుత్వ వైద్య కళాశాల ఆదోని లో నిర్మిస్తే అందులో 450 పడకల 24/7ఆసుపత్రి నిరంతరం అందుబాటులో ఉంటుంది ప్రతి విభాగానికి స్పెషలిస్ట్ డాక్టర్ లు అందుబాటులో ఉంటారు సుమారు 6 నియోజకవర్గాల నుండి ప్రజలు వైద్యం కోసం ఆదోని కి వస్తారు.ఇక్కడి స్థానిక విద్యార్థులు భవిష్యత్తు వైద్యులుగా మారుతారు.కళాశాలకు అనుసంధానంగా పట్టణంలో ఏరియా, %DEIC,MCH% లాంటి ఆసుపత్రులు పరిధి పెరుగుతుంది.ప్రజా రవాణా పెరిగి చిన్న చిన్న వ్యాపారాలు,మధ్యతరగతి కుటుంబాల ఆర్థికంగా బలోపేతం అయ్యే గొప్ప అవకాశం అక్కడ ఉందేది ప్రజా ఆరోగ్యం విషయంలో ఒక గొప్ప యజ్ఞం.మన ఆదోని లో ఉంటూ,ఆదోని కే తల మానికంగా మెడికల్ కాలేజి నిలుస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ముజీబ్ బాషా, జాయింట్ సెక్రటరీ రాహుల్. తదితరులు పాల్గొన్నారు.

# .పూర్వ విద్యార్థుల సంఘం సేవలు అభినందనీయం... రిటైర్డ్ సీఈఓ.

## విద్యకు పేదరికం అడ్డు కాకూడదు... తహసిల్దార్.

## ఇష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చు.. ఎంపీడీవో. -పేద ప్రతిభగల విద్యార్థులకు స్కాలర్ షిప్ ల పంపిణీ.

**వెలుగోడు ఆగస్టు 22 రిపబ్లిక్ న్యూస్** వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం సేవలు అభినందనీయమని రిటైర్డ్ జిల్లా పరిషత్ సీఈవో జైపాల్ రెడ్డి అన్నారు. విద్యకు పేదరికం అడ్డుకాకూడదని వెలుగోడు మండల తాసిల్దార్ శ్రీనివాసులు గౌడ్ అన్నారు. ఇష్టపడి చదివితే దేనిని నా సాధించవచ్చు అని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు జిల్లా పరిశ్రమల పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థి అభినందన సభ ను హెడ్మాస్టర్ మాలిక్ ఖాన్ అధ్యక్షతన నిర్వహించారు. మొదటగా పాఠశాలలో విద్యా బుద్ధులు నేర్పి స్వర్గస్తులైన ఉపాధ్యాయుల పాఠశాల విద్యార్థుల ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. వక్తలు గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జైపాల్, ఎం ఈ ఓ బ్రహ్మం నాయక్, చెక్కిలం రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ కలిగి, తల్లితండ్రుల , గురువుల , పెద్దలపట్ల గౌరవం కలిగి ఉండి విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. అదేవిధంగా జన్మనిచ్చిన తల్లిదండ్రులను పుట్టిన ఊరిని చదువుకున్న పాఠశాలను విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఎప్పటికీ మరవరాదు అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి దేశాభివృద్ధిలో పాటుపడాలన్నారు. మెడిసిన్లో పీజీ సీటు సాధించిన డాక్టర్లు జి రమేష్, సి శశి ప్రణయ రెడ్డి, ఇ. రాజ్ కుమార్, జె .సమీరా , వై చక్రపాణి, డి ఎస్ ఎస్ సమీరా కుమార్, జి నివేదిత రెడ్డి. లతోపాటు మెడిసిన్ ఎంబి బిఎస్ చదువుచున్న పిబుష్రానూర్, షేక్ పర్వేజ్, ఎం



ప్రవీణ్ కుమార్, లతోపాటు ట్రిబుల్ ఐటీ సాధించిన ఎం నాసియా, బిహెచ్ఎంఎస్ సీట్లు సాధించిన లాలం వెంకట ధరణి, వెంకట చిన్మయి లను శాలువలు పూలమాలలు మెమెంటోలతో ఘనంగా సమర్పించారు. పదవ తరగతిలో టాపర్లుగా నిలిచిన సాధిక్, లక్ష్మి, చరణ్య, సాయి స్పూర్తి , పావన మిత్ర, కోనేటి పునీత, సమీరా లను కూడ మెమెంటో, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ప్రతిభ చాటిన పేద విద్యార్థుల ఉపకార వేతనాల్లో భాగంగా 14 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 6000 రూపాయల చొప్పున చెక్కులను అందించారు. అదేవిధంగా వెలుగోడులోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇంగ్లీష్ మీడియం లో మోమిన్ ఫాతిమా, తెలుగు మీడియంలో వాసవి ప్రసన్న, ఉర్దూ మీడియం లో ఎస్ చాందిని లను ఒక్కొక్కరికి 5000 రూపాయలు చెక్కులను అందించారు. పాఠశాలలో టాపర్ అమ్మాయి కి ఐదు వేల రూపాయల చెక్కును అల్లే లక్ష్మమ్మ జ్ఞాపకార్థం కుమారుడు అల్లే వెంకటరామి రెడ్డి పేర్ల మీద



అందించారు. తెలుగు పండిట్ సిహెచ్ సుబ్బరాయుడు జ్ఞాపకార్థం శిష్యుడు ప్రసాద్ రెడ్డి తెలుగులో సబ్జెక్టులో టాపర్లుగా నిలిచిన అమ్మాయి కి 2500 మూమెంట్ ఫాతిమా కి 2000 ఎస్ జానీర కి 1500 రూపాయల చెక్కులను అందించారు చెక్కులను అందించారు. డాక్టర్ మద్దెల రామిరెడ్డి శ్రీమతి మద్దెల రామలమ్మ గార్ల సహకారంతో పాఠశాల లేడీ టాపర్ కి 5000 రూపాయలు బెస్ట్ ఆల్రౌండర్ నాగమోహన్ కు 5000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ఓసా అధ్యక్షుడు రామలింగారెడ్డి, ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, కార్యదర్శి మక్బుల్ భాష ,సహాయ కార్యదర్శి నారాయణ సుల్తాన్ మొహిద్దీన్ శ్రీకాంత్ రెడ్డి, నసరుల్లాఖాన్ శ్రీనివాసులు రాంపుల్లయ్య మొయినుద్దీన్, పార్థసారథి, అబ్దుల్ సుకూర్, రవి శంకర్ శర్మ, అతావుల్లా, షాజహాన్, తదితర ఓస సభ్యులు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

# శౌర్య హొండా ఆధ్వర్యంలో సీబీ 125 నూతన బైక్ మార్కెట్లోకి విడుదల









**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 22 (రిపబ్లిక్ న్యూస్?)**
నగరంలోని జీ.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శౌర్య హొండా షోరూం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిబి 125 మోటార్ బైక్ ను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శౌర్య హొండా షోరూం అధినేత విశ్వమోహన్, డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత డాక్టర్ కె వి సుబ్బారెడ్డి , కార్పొరేటర్ పద్మలతారెడ్డి తోపాటు శౌర్య హొండా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ శౌర్య హొండా ఆధ్వర్యంలో సీబీ 125 అనే నూతన బైక్ను మార్కెట్లోకి విడుదల చేసిన కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. హొండా కంపెనీకి సంబంధించి ఏ నూతన బైకు మార్కెట్లోకి వచ్చిన కర్నూల్ నగరంలో వెంటనే వాటిని మార్కెట్లోకి విడుదల చేస్తున్న శౌర్య హొండా షోరూం అధినేత విశ్వమోహన్ ను ఆయన అభినందించారు. నూతనంగా మార్కెట్లోకి వచ్చిన సీబీ 125 బైక్ లీటర్ కు 80 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని షోరూం ప్రతినిధులు తెలిపారని, ఇది ఎంతో ఉపయోగకరమైన చెప్పారు .దీనికి తోడు ఇంధనం ఆదాతో పాటు కాలుష్య రహితంగా ఈ మోటార్ బైక్ను తీర్చిదిద్దడం అభినందనీయమని చెప్పారు. ఈ బైకు వేగంగా ఉన్న నేపథ్యంలో బైక్ రైడింగ్ చేసేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి బైకులు నడపాలని ఆయన సూచించారు. శౌర్య హొండా షోరూం వ్యాపార పరంగా మరింత విజయవంతంగా ముందుకు సాగాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆకాంక్షించారు.

# సివిల్ ఏపిఎస్పీ కానిస్టేబుళ్ళుగా ఎంపికైన అభ్యర్థులు ఆగస్టు 25, 26 తేదిలలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలి

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 22)**
కర్నూలు జిల్లా ఏపిఎస్పీ 2 వ బెటాలియన్ పోలీసు పెరేడ్ గ్రౌండ్లో ఎస్ సి టి కానిస్టేబుళ్ళ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరై, ఎస్ సి టి సివిల్, ఏపిఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన పురుష, స్త్రీ అభ్యర్థులు ఆగస్టు 25, 26 తేదిలలో కర్నూలు జిల్లా పోలీసు(కొండారెడ్డి బురుజు దగ్గర) కార్యాలయం లో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు సెలక్షన్ ప్రక్రియలో అప్పుడు అప్లికేషన్ తో జతపర్చిన అన్ని ధృవ పత్రాల ఒరిజినల్ సర్టిఫికేట్స్, గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించిన 3 సెట్ల జిరాక్స్ కాపీలను, 4 పాస్పోర్టు సైజ్ కలర్ ఫోటోలను తీసుకుని రావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

# సమాజంలో జరుగుతున్న లోపాలను ప్రశ్నించడమే మనిషి హక్కు

## సమాజం అభివృద్ధికి యువత కృషి చేయాలి -మహబూబ్ బాషా,స్పెషల్ పోలీస్ డిఎస్పీ











**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 22(రిపబ్లిక్ న్యూస్)**
సమాజంలో జరుగుతున్న లోపాలను ప్రశ్నించడమే మనిషి హక్కు అని, సమాజ అభివృద్ధికి యువత కృషి చేయాలని స్పెషల్ పోలీస్ డిఎస్పీ మహబూబ్ బాషా సూచించారు. శు క్రవారం కర్నూలు జిల్లా,కల్లూరు మండలం ఎంపీడీఓ కార్యాలయం బిసి స్టడీ సర్కిల్ లో %=+బీ% హ్యూమన్ రైట్స్ %ఓ% యాంటీ కరప్షన్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ఆజాద్,జిల్లా ఉపాధ్యక్షులు పరమేష్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు.సమావేశా నికి స్పెషల్ పోలీస్ డిఎస్పీ మహబూబ్ బాషా,ఎపి ఇంచార్జి జి.విజయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ, యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా నాయ కులు విజయ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా స్పెషల్ పోలీస్ డిఎస్పీ మహబూబ్ బాషా మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న లోపాల పట్ల ప్రశ్నించే స్థాయికి యువత ఆగాహన పెంచుకోవాలిన అవసరం ఉందన్నారు. ప్రశ్నించినపుడే సమస్యకు న్యాయం జరుగుతుంది అన్నారు.ప్రస్తు తం సమాజంలో ప్రశ్నించే గొంతు లేక ప్రజలు వివిధ రకాలుగా నష్టపోతున్నా రని, హింసించబడుతున్నారని ఆవేదన చెందారు. %=+బీ% హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ వారు ప్రజల తరఫున నియమ నిబంధనలతో ప్రశ్నించే గొంతుగా మారి వారికి అన్ని రకాలుగా సహకారం అందిస్తూ సమాజ మార్పుకు కృషి చేయాలని సూచించారు.నేడు %=+బీ% హ్యూమన్ రైట్స్ %ఓ% యాంటీ కరప్షన్ అసోసియేషన్ జిల్లా కమిటీ బృందం తీసుకునే కార్యక్రమాలకు ఎల్లవేళలా తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు.ప్రజా సమస్యల పట్ల నిస్వార్థపాతంగా,నిస్వార్థంగా పని చేసినపుడే సమాజ సేవకులుగా చిరంజీవులుగా సమాజంలో మన్ననలు పొందుతారని పేర్కొన్నారు.ఎపి ఇంచార్జి విజయ్ కుమార్ మాట్లాడుతూ %=+బీ% హ్యూమన్ రైట్స్ %ఓ% యాంటీ కరప్షన్ అసోసియేషన్ జిల్లా కమిటీ నిర్వహణలకు రాష్ట్ర కమిటీ అండగా నిలుస్తుందన్నారు. నిబద్ధతతో ప్రతి ఒక్కరు %=+బీ% హ్యూమన్ రైట్స్ %ఓ% యాంటీ కరప్షన్ అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా నాయకులు వి.విజయ్ కుమార్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి బి. ఆజాద్ లు మాట్లాడుతూ %=+బీ% హ్యూమన్ రైట్స్ %ఓ% యాంటీ కరప్షన్ అసోసియేషన్ సంస్థ నియమ నిబంధనలతో ప్రతి ఒక్కరిని సమానంగా చూస్తూ,వారి సమస్యలు పరిష్కారం కోసం,ప్రజలను చైతన్యం చేయడం కోసం ఆయా ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని చెప్పారు.ప్రతి ఒక్కరూ అసోసియేషన్ సంస్థ నిబంధనల మేరకు కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.అనంతరం డిఎస్పీ మహబూబ్ బాషా చేతుల మీదుగా కర్నూలు జిల్లా నూతన బాడీ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జి.విజయ కుమార్,చిరంజీవి, పావన్న,నాగేంద్రుడు,పత్కొం నియోజకవర్గ అధ్యక్షులు చిన్నస్వాములు,ఓర్వకల్ మండలం అధ్యక్షులు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

**మట్టి విగ్రహాలపై ప్రజలకు అవగాహన కల్పించండి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, ఆగస్టు, 22( రిపబ్లిక్ న్యూస్) :-**
గణేష్ ఉత్సవాలను పటిష్టంగా నిర్వహించడంతో పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలను జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, గణేష్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో గణపతి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాతో కలిసి సంబంధిత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... గణేష్ ఉత్సవాలల్లో భాగంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా నిర్వహించాలి. నంద్యాల చిన్నచెరువులో నిమర్జనం కార్యక్రమం నిర్వహించనున్నందున అక్కడ 5 నిమర్జన పాయింట్స్ ఏర్పాటు చేయడంతో పాటు బండ్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారిని, విగ్రహాలు ఏర్పాటు చేసే చోట సరిపడా




లైటింగ్ ఉండేలా చూడాలని విద్యుత్ శాఖ వారిని, రహదారుల్లో పాట్ హోల్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బీ అధికారులను, నిమజ్జన పరిసర ప్రాంతాల్లో శానిటేషన్ పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారులను, అదే విధంగా నిమజ్జన సమయంలో ఆర్టీసీ బస్సులను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ వారిని, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అధిక వర్షాల కారణంగా నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున నీటి ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని అందుకు తగు చర్యలు తీసుకోవాలని కెసి కెనాల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ....గణేష్ ఉత్సవ నిర్వాహకులు విగ్రహా ఏర్పాటుకు గాను గణేష్ ఉత్సవ్.నెట్ లో నమోదు చేసుకోవడం ద్వారా సింగిల్ విండో అనుమతులు ఇవ్వడం జరుగుతోందన్నారు. పెద్ద డిజెల ద్వారా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. జెసిబి, క్రేన్స్ సరిపడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుణ్ణి పూజిద్దాం-పరివర్యాణాన్ని రక్షిదాం అనే జ్యూట్ బ్యాగ్స్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల ఏఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనారు.

# రైతులకు యూరియా కొరత రాకుండా ప్రత్యేక చర్యలు

**ఏ సీజన్ కు సంబంధించి ఆ సీజన్ కు ఎరువులు సరఫరా -యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందొద్దు**

**ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే కఠిన చర్యలు -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, ఆగస్టు 22( రిపబ్లిక్ న్యూస్):**
రైతులకు యూరియా కొరత రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో రైతులకు యూరియా సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి. .విష్ణు చరణ్, మార్క్ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...రైతులు యూరియా సరఫరా విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్



సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని రైతులు అవసరం మేరకు యూరియా వాడాలన్నారు.
గత సంవత్సరం రైతులకు యూరియా ఎంత అవసరమో ఈ ఏడాది అంతకుమించి యూరియా రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. రైతులు రబి సీజన్ కు యూరియా రాదేమో అనే ఒక అపోహతో అవసరానికి మించి యూరియా తీసుకుపోతున్నారని రైతులు అలాంటి అపోహలు పడరాదని ఏ సీజన్ కు సంబంధించిన యూరియా ఆ సీజన్ కు తప్పకుండా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ అధికారులు నిఘా పెట్టాలన్నారు. 2025 ఖరీఫ్ సీజన్లో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగిందని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రణాళికలతో ఎరువుల సరఫరా చేయడం జరుగుతుందన్నారు.
రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్ ఫెడ్ కు 50 నుంచి 70% ఎరువుల కేటాయింపులను పెంచడం జరిగిందన్నారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలించినా కృత్రిమ కొరత సృష్టించినా, కఠిన చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అధికారులకు సూచించారు.

# స్వమిత్వ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్**

**పాణ్యం, ఆగస్టు 22( రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో జరుగుతున్న స్వమిత్వ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ సంబంధిత అధికారులకు సూచించారు.
శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ పాణ్యం మండలం, భూపనపాడు గ్రామంలో జరుగుతున్న స్వమిత్వ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం స్వమిత్వ సర్వే కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఈ సర్వే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ఈనెల 31వ తేదీ లోపల పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్



శాఖ ద్వారా సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు బృందాలుగా ఏర్పడి సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. మన జిల్లాలో ఆగస్టు 1వ తేదీ నుంచి సర్వే జరుగుతోందని నంద్యాల జిల్లాలో 188 గ్రామాలలో స్వమిత్వ సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంకా సర్వే టీమ్స్ పెంచి ఆగస్టు 31వ తేదీ లోపల సర్వే పూర్తి చేయాలన్నారు. స్వమిత్వ సర్వే వల్ల ఎటువంటి ఎన్ క్రోచ్ మెంట్ సమస్యలు ఉండవని, ఎవరి ఆస్తి వారికే చెల్లెందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. సర్వే పూర్తి అయిన తర్వాత ప్రతి ఒక్కరికి ప్రాపర్టీ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ స్వమిత్వ సర్వే కార్యక్రమం పూర్తయ్యేందుకు సహకరించాలన్నారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సర్వే మ్యాప్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లలితా బాయి, ఎంపీడీవో, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ డ్రగ్స్ , యాంటీబయోటిక్స్ వినియోగం పై అవగాహన సదస్సు ఏర్పాటు

**నంద్యాల ఆగస్టు 22 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల పట్టణ కేంద్రంలోని తేజస్విని హోటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు నంద్యాల డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న ఆధ్వర్యంలో నార్కోటిక్ డ్రగ్స్ మరియు యాంటీబయోటిక్స్ వినియోగం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల అడిషనల్ ఎస్పీ .యుగంధర్ బాబు పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సు నందు నంద్యాల జిల్లాలోని అన్నీ మెడికల్ ఏజెన్సీ యజమానులు,కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ లు మరియు మెడికల్ షాప్ యజమానులు హాజరు కావడం జరిగింది.
ఈ అవగాహన సదస్సు నందు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మెడికల్ షాప్ యజమానులు డాక్టర్ గారి ప్రిస్క్రిప్షన్ లేకుండా పేషెంట్లకు ఎలాంటి ఎన్ ఆర్ ఎక్స్ మందులు ఇవ్వరాదని తెలిపినారు. యువతకు మత్తును ఇచ్చే మందులు ఇవ్వరాదని అలా అడిగిన వారి వివరములు పోలీసులకు సమాచారం ఇవ్వాలని వీటిపై



ఈగల్ టీమ్ మరియు పోలీసు వారు ఎప్పటికప్పుడు నిఘా వుంచి గమనిస్తూ వుంటుంది. ఈగల్ ఐ జి పి ఆకే.రవి కృష్ణ ఆధ్వర్యంలో ఈగల్ టీం మొదలు పెట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 100 టీమ్ లతో "ఆపరేషన్ గరుడ" అనే పేరుతో మెడికల్ షాప్ ల పైన రైడ్ చేసినారు. అందులో బాగంగా నంద్యాల జిల్లాలోని సుమారు 10 మెడికల్ షాప్ పైన రైడ్ చేసి కొన్ని రకాల ఎన్ ఆర్ ఎక్స్ మందుల అమ్మకం పైన, హెచ్1 రెజిస్టర్, ఓ టి సి సేల్స్ మరిన్ని వెయిలేషన్స్ పైన కేసులు నమోదు చేసినారని ముందు రోజుల్లో కూడా ఆపరేషన్ గరుడ 2.0 వుంటుందని అప్పటిలోగా మెడికల్ షాప్ యజమానులు అందరూ కూడా వ్యాపార దృష్ట్యా కాకుండా సమాజం పైన భాధ్యత గా ఉండి గరుడ 2.0 రైడ్ లో నంద్యాల జిల్లాలో ఒక్క కేసు కూడా నందు కాకుండా చేసి నంద్యాల జిల్లాకు మంచి పేరు తేవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు తో పాటు నంద్యాల జి జి హెచ్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. వెంకట రమణ , నంద్యాల డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న , కర్నూలు డ్రగ్స్ ఏడి రమాదేవి, కర్నూల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ జయరాముడు , నంద్యాల జిల్లా కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి , ఈగల్ టీమ్ వారు మరియు నంద్యాల జిల్లాలోని అన్నీ మెడికల్ ఏజెన్సీ యజమానులు,కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ లు మరియు మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు



# మహానంది ఫల మాలలతో కన్నులవిందుగా కామేశ్వరీ దేవి

**మహానంది, ఆగస్టు 22, (రిపబ్లిక్ న్యూస్)**
మహానందిలో శ్రీ కామేశ్వరీదేవి అమ్మవారికి శ్రావణమాసం, చివరి శుక్రవారం పురస్కరించుకుని వివిధ రకాల ఫలాలతో మాలలు చేసి అమ్మవారికి చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు, ఆలయ ముఖ్య అర్చకులు ఆధ్వర్యంలో ఉదయం నుంచి కామేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసం ముగియనుండటంతో ఆలయంలో సందడి నెలకొంది. పలు ప్రాంతాల చెందిన భక్తులు అమ్మవారిని దర్శించి తరించారు.



# మృతుడి కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక చేయూత

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖల మంత్రి సవితమ్మ**

**శ్రీ సత్యసాయి పెనుకొండ,**
**ఆగస్టు 22, (రిపబ్లిక్ న్యూస్):**
తెలుగుదేశం కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీనేనని మంత్రి సవితమ్మ తెలిపారు. పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం వెలగమేకలపల్లి తాండా కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కృష్ణ నాయక్ రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీ



కార్యాలయం నుండి రూ. 5 లక్షల రూపాయల ప్రమాదభీమాను శుక్రవారం రూ. 5 లక్షల రూపాయలు మంజూరు పత్రం అందచేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ వారింటికి వెళ్లి అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులని పరామర్శించి అధైర్య పడకండి తెలుగుదేశం పార్టీ మీకు అండగా ఉంటుందని మంత్రి సవితమ్మ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం, భద్రతే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని తెలిపారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చొరవతో మంజూరయ్యాయని తెలియచేశారు. మంత్రి సవితమ్మ తో పాటు టీడీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# అకస్మాత్తుగా వీఆర్ఏ జాల గురుస్వామి మరణం

**తమ ప్రగాఢ సానుభూతిని తెలిపిన తోటి వీఆర్ఏల సంఘం నాయకులు**

**దహన సంస్కారాల కొరకు 25వేలు అందజేసిన తహసిల్దార్-జి.సుభద్రమ్మ**

**పాములపాడు ఆగస్టు 22 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామ రెవెన్యూ సహాయకునిగా విధులు నిర్వహిస్తూ ఈరోజు ఉదయం అకస్మాత్తుగా జాల గురుస్వామి మరణించడంతో రెవెన్యూ శాఖ తరపున తహసిల్దార్- జి.సుభద్రమ్మ దహన సంస్కారాలకు, మట్టి ఖర్చులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అలాగే వీఆర్వో రాముడు, గ్రామ రెవెన్యూ సంఘం తరఫున మండల అధ్యక్షులు పరమేశ్వరుడు, మండల కమిటీ చంద్రుడు, అహమ్మద్ హుస్సేన్, రమేష్ పాల్గొనడం జరిగింది.






# ఆదివారం నెరవాటి పాలి క్లినిక్ లో ఉచిత మెగా వైద్య శిబిరం

**నెరవాటి పాలి క్లినిక్, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణ.**

**నంద్యాల ఆగస్టు 22 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల గాంధీ చౌక్ సమీపంలో ఉన్న నెరవాటి పాలి క్లినిక్, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ,ఆదివారం నెరవాటి పాలి క్లినిక్ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,పాలి



క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ వినోద్, డాక్టర్ సుమన్,రమేష్, హరినాథ్ , నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సోమేసుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి,కోశాధికారి అమిదేల జనార్ధన్ శిబిరం వివరాలు శుక్రవారం ప్రకటించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ వ్యాధులు మరియు ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ ఫాతిమా, ఎముకలు, కీళ్ల నిపుణులు డాక్టర్ సుమన్ కుమార్,చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ పబ్బతి దివ్య తేజ, దంత వైద్యులు డాక్టర్ పద్మ ప్రియాంక, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నటరాజ్ వైద్య సేవలు అందిస్తారు. ఎముకల సాంద్రత, పటుత్వాన్ని సూచించే బి.ఎం.డి. పరీక్ష అవసరమైన వారికి ఉచితంగా నిర్వహిస్తారు. అవసరమైన ఇతర పరీక్షలు కూడా నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నంద్యాల పట్టణం పరిసర ప్రాంతాల ప్రజలను కోరారు.ఐ

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు







**నంద్యాల ఆగస్టు 22( రిపబ్లిక్ న్యూస్) :** మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలను బలిజ కాపు రాక్స్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కామిని మల్లికార్జున శ్రీనివాసులు మాట్లాడుతూ పద్మభూషణ్ చిరంజీవి సినిమా రంగంలోనే కాకుండా బ్లడ్ బ్యాంక్ తదితర సేవా కార్యక్రమాలతో సేవలలో కూడా మెగాస్టార్ గా ప్రజల గుండెల్లో చిరకాలం నిలుస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల అడ్మిన్ సింహాద్రి ,సురేష్ ,శ్రీహరి ,బ్రహ్మం ,మధు, లింగం ,మహేష్, ప్రసాద్ ,మురళి కేఆర్ సభ్యులు పాల్గొన్నారు జరిగింది.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**నందిగామ, కంచికచర్ల ప్రతినిధి, ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)**
తెలుగు సినిమా అగ్ర నటుడు పద్మ విభూషణ్ డాక్టర్ కొణిదెల చిరంజీవి పుట్టినరోజు వేడుకలు నందిగామ, కంచికచర్ల లలో ఘనంగా చేశారు. కంచికచర్ల జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నాయిని సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రంగా విగ్రహం వద్ద జాతీయ రహదారిపై అభిమానుల కోలాహలం నడుమ బాణాసంచా కాల్చి కేకులు కట్ చేసి అభిమానులకు పంచారు. అభిమానులు అధిక సంఖ్యలో




తరలివచ్చి సందడి చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ చిరంజీవి అంటే తెలియని తెలుగు వారు ఉండరని తన నటన, డాన్స్, ఫైట్స్ తో యావత్ సినీ ప్రపంచాన్ని శాసించాడు అని పేర్కొన్నారు. కొన్ని కోట్ల మంది అభిమానుల హృదయాల్లో కళామతల్లి వరప్రసాదంగా చిరస్థాయిగా నిలిచిపోయారు అని అన్నారు. చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయం అందిస్తూనే ఉన్నానని మునుముందు కూడా అదే పంథా అవలంబిస్తానని సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దేవి రెడ్డి శ్రీనివాసరావు, చిరంజీవి యువత పట్టణ అధ్యక్షుడు కొటారు దేవేంద్ర, పసుపులేటి శ్రీను, పసుపులేటి గోపి, రోజా రమణి, వనపర్తి పద్మారావు, పుప్పాల వేణుగోపాల్, బత్తుల కృష్ణ, కంభంపాటి తిరుమలరావు, కుసునూరు నరసింహారావు, మణి అలాగే నందిగామలో కొట్టే బద్రి, వీర మహిళలు, జనసేన సభ్యులు, చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా మెగస్టార్ జన్మదిన వేడుకలు సందడిగా చేశారు. ఇంకా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# మతిమరుపు వ్యక్తి ఫిర్యాది..

## ఉక్కిరిబిక్కిరి అయినా పోలీసులు





దొంగతనానికి గురైన ఇల్లు



దొరికిన డబ్బు

**యాలాల ఆగస్టు 22 (రిపబ్లిక్ న్యూస్)**
తన ఇంట్లో దొంగలు పడ్డారని ఓ మతిమరుపు వ్యకి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ముప్పు తిప్పలు పడ్డారు. సుమారు మూడు గంటల పాటు దొంగను కనిపెట్టాలని చేసే ప్రయత్నం వృధాగా మారింది. ..

వివరాల్లోకెళ్తే

వికారాబాద్ జిల్లా యాలాల మండలం అచ్యుతాపూర్ గ్రామంలో శుక్రవారం గొల్ల శివయ్య ఇంటికి తాళం వేసి వ్యవసాయ పొలానికి వెళ్లాడు. అయితే ఈ క్రమంలో శివయ్య కొడుకు శ్రీనివాస్ గ్రామంలోనే ఉండగా ఊర్లోకి పందులు పడతామని ఓ ముగ్గురు వ్యక్తులు అనుమానితులుగా తిరిగారు. శివయ్య ఇంటి వద్దకు వచ్చిన అనుమానితులు శివయ్య ఇంట్లోకి వెళ్లి బయటకు వచ్చారు ఇది గమనించిన శివయ్య కొడుకు శ్రీనివాస్ ఎందుకు వచ్చారని వాళ్ళని ప్రశ్నించగా పందులు పట్టడానికి వచ్చామని వారు పేర్కొన్నారు. అయితే శ్రీనివాస్ తన ఇంటి పరిసరాలను చూడగా అప్పటికి ఇంటికి తాళం లేకపోవడంతో తన తండ్రి (శివయ్య) కు ఫోన్ చేసి తాళం విషయాన్ని అడిగాడు. ఇంటి సైడు కొందరు అనుమానం గల వ్యక్తులు వచ్చారని తాళం వేశావా అని ఫోన్లో సంపాదించగా, మతిమరుపుతో అవును తాళం వేశాను. ఇంట్లో డబ్బులు ఉన్నాయి అని శివయ్య కొడుకు శ్రీనివాస్ తో పేర్కొనడంతో అప్పటికే అనుమానంగా ఉన్న శ్రీనివాస్ పందులు పట్టేవారు తమ ఇంట్లో దొంగతనం చేసి ఉండొచ్చని వాళ్ళని వెంబడించే ప్రయత్నం చేశాడు. దీంతో వాళ్లు అక్కడి నుంచి పరారయ్యారు. ఇదిలా ఉండగా హడావిడిగా ఇంటికి వచ్చిన తండ్రి శివయ్య ఇంట్లో రెండున్నర లక్షలు ఉన్నాయని తాను దాచిపెట్టిన చోటు వెతక్కుండా ఒక పెట్టెలో చూడగా అక్కడ కనిపించలేదు. దీంతో నిజంగా దొంగతనం అయిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తాండూర్ రూరల్ సీఐ నగేష్ ఫిర్యాదు అందిన వెంబడే పోలీసులు తో గ్రామానికి చేరుకొని లక్షలలో డబ్బు మాయం పై దర్యాప్తు వేగవంతం చేశారు. గ్రామంలోకి వచ్చిన పందుల పట్టే వారి పై అనుమానంతో నిఘా పెంచి వారి పై విచారణ మొదలుపెట్టారు. ఈ క్రమంలో పందులు పట్టే వారు తెచ్చిన ద్విచక్ర వాహనం పరిగి లో ఉన్నట్లుగా గమనించి పరిగి పోలీసుల సహకారంతో పందులు పట్టే వారిని అదుపులో తీసుకున్నారు. పందులు పట్టేవారు తాము దొంగతనం చేయలేదని ఒకవైపు చెప్పారు. అయితే ఈ క్రమంలో మరో మారు శ్రీనివాస్, శివయ్య పలుమార్లకు ఒకసారి మాట చెప్పటంతో అనుమానం వచ్చిన పోలీసులు ఇంట్లోకి వెళ్లి మరొకసారి మాయమైన డబ్బుల చోటు చూడాలని వెతికారు. అయితే ఇంట్లో ఉన్న పెట్టెల పక్కనే ఉన్న ఒక రాతి గోళం లో శివయ్య రూపాయలు 2 లక్షల 90 వేలు దాచి ఉండడాన్ని గమనించారు. అప్పుడు శివయ్య అవక్కయ్యాడు.. అవును నేనే పెట్టాను. మొదట్లో పెట్టెలో పెట్టి వాడినని తర్వాత గోలామ్ లో పెట్టానని మతి రావడంతో చోరీ జరిగిందంతా అవస్తవమని మతిమరుపు ద్వారా ఇదంతా జరిగిందని గమనించారు. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఒక మతిమరుపు ఇంత పని చేసింది అని నిదర్శనం పోలీసులను పరుగులు పెట్టించింది.


# అకాల వర్షాలతో చేనేతలకు భారీ దెబ్బ

## ప్రభుత్వం తక్షణమే స్పందించాలి





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 22)**
ఎమ్మిగనూరు పట్టణంలో అకాల వర్షాలు చేనేత కుటుంబాల జీవితాలను దెబ్బతీశాయి. మగ్గాలు ఏర్పాటు చేసిన గుంతలలో వర్షపు నీరు చేరడంతో నేసే పనులు పూర్తిగా ఆగిపోయాయి. ఇళ్లలోకి వర్షపు నీరు చేరి మగ్గాలు దెబ్బతిన్నాయి. ముడి సరుకులు నీట మునిగిపోవడంతో చేనేతలు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొన్నారు. నిత్యం మగ్గం నేస్తే గాని పొట్ట నిండని పరిస్థితిలో ఉన్న ఈ కుటుంబాలు ఇప్పుడు మగ్గమే నేయలేని స్థితిలో పడిపోయాయి.



ఈ సమస్యలను గమనించిన ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ఆదేశాల మేరకు, వైసీపీ జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ మునిసిపల్ వైస్ చైర్మన్ %ఁ% నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి.నజీర్ అహమ్మద్ గారు 5వ వార్డులోని ప్రభావిత ప్రాంతాలను పర్యటించారు. వారు బాధిత చేనేత కుటుంబాలను ప్రత్యక్షంగా కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాల వల్ల మగ్గాలు దెబ్బతిన్న దృశ్యాలను పరిశీలించి తక్షణ సాయం అవసరమని గుర్తించారు.చేనేత కుటుంబాలు నేతలతో మాట్లాడుతూ గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయములో తమకు లభించిన సాయాన్ని గుర్తు చేసుకున్నారు. "నేతన్న నేస్తం పథకం ద్వారా సంవత్సరానికి రూ.24,000/- మాకు అందేది. 100 యూనిట్ల ఉచిత కరెంట్ లభించేది. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి పథకం మా ఇంటి వద్దకే చేరేది. అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబం నష్టపోకుండా ప్రభుత్వం పథకాలను అందించేది. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో ప్రతి కుటుంబానికి వాలంటీర్ల ద్వారానే అవసరమైన సరుకులు ఇంటికి చేరాయి. ఆ సమయంలో ఎంత కష్టమైనా ప్రభుత్వం అండగా నిలిచింది" అని వారు వివరించారు.



కానీ ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయిందని వారు వాపోయారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. ఒక్క పథకం కూడా మాకు అందడం లేదు. మా సమస్యలను పరిష్కరించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నేతలు ఎవరూ కనీసం మా ఇళ్లకు వచ్చి సమస్యలు అడగలేదు. ఇప్పుడు మా సమస్యలు వినేవారు, పరిష్కరించే వారు కరువయ్యారు" అని చేనేతలు ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపీ నేతలు ఈ సందర్భంలో మాట్లాడుతూ,మీరు ఎదుర్కొంటున్న నష్టాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక దృష్టికి వెంటనే తీసుకెళ్తాము. ప్రభుత్వం మీ సమస్యల పట్ల స్పందించేలా కృషి చేస్తాము. తగిన నష్టపరిహారం అందించేందుకు ఒత్తిడి తీసుకొస్తాము. చేనేతల సమస్యల పరిష్కారం కోసం వైసీపీ ఎల్లప్పుడూ మీకు అండగా నిలుస్తుంది అని భరోసా ఇచ్చారు.

వైసీపీ నేతలు గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వ తేడాను కూడా స్పష్టంగా చేనేతలతో చర్చించారు. వైసీపీ ప్రభుత్వం చేనేతలను రక్షించేందుకు ఎన్నో పథకాలను అమలు చేసి, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసిందని, కానీ ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం ఆ పథకాలన్నింటినీ నిలిపివేసి, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోయిందని వారు పేర్కొన్నారు. చేనేతలకు తక్షణ నష్టం జరిగిందని గుర్తించి, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే మరింత దుర్భర పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో పిక్స్ డిపాజిట్ల గోల్ మాల్...

## ఫోర్జరీ సంతకాలతో రూ 6.04 లక్షలు స్వాహా





**వికారాబాద్ జిల్లా ఆగస్టు 22 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా తాండూరు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్లు విత్ డ్రా గోల్ మాల్ కలవరం రేపింది. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో జరిగింది. బ్రాంచ్ మేనేజర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.2008 -2011 సంవత్సరంలో అప్పటి దక్కన్ గ్రామీణ బ్యాంక్ తాండూర్ శాఖలో విశాలాక్షి అనే మహిళ 99 వేల తో ఫిక్స్ డిపాజిట్ చేసిందని దాని కాల పరిమితి 29 జూలై 2004లో ముగిసిందని తెలియజేశారు. ఆమె బ్యాంకుకు వచ్చి తమ పిక్స్ డిపాజిట్ డబ్బులు ఇవ్వాలని బాండ్ ఇవ్వడంతో సిస్టంలో వివరాలు సేకరిస్తే 2004 సెప్టెంబర్ నెలలో ఫిక్స్ డిపాజిట్ పై ఉన్న సొమ్ము విడ్రా దాన్ని క్లోజ్ చేసినట్లు తేలిందని అన్నారు. ఈ విషయం ఆమెకు చెప్పడంతో తన దగ్గర ఉన్న ఒరిజినల్ ఫిక్స్ డిపాజిట్ బాండ్లను చూపి బాండ్ తన దగ్గర ఉండగా డబ్బులు ఎలా డ్రా చేస్తారు డిపాజిట్ ఎట్లా క్లోజ్ చేస్తారని ఫిర్యాదు చేయడంతో దీనిపై విచారణ జరిపినట్లు తెలియజేశారు. దక్కన్ గ్రామీణ బ్యాంక్ లో పని చేసిన ప్రేమ్ సింగ్ అనే ఔట్సోర్స్ ఉద్యోగి 2024 జులైలో ఖాతాదారుకు తెలియకుండా ఫిక్స్ డిపాజిట్ సొమ్ము ఏటీఎం ద్వారా డ్రా చేసినట్లు గుర్తించామని తెలియజేశారు. అప్పట్లో అదే బ్యాంకులో పనిచేసిన ఔట్సోర్సు ఉద్యోగి ప్రేమ్ సింగ్2024 లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తాండూర్ శాఖలో పనిచేస్తున్న కారణంగా ఇది సాధ్యమైందని అన్నారు. దక్కన్ గ్రామీణ బ్యాంక్ పేరుతో ఉన్న రెండు ఖాళీ బాండ్లను తీసుకొని పూరించి అప్పటి బ్యాంకు మేనేజర్ సంతకం ఫోర్జరీ చేసి రెండు కొత్త ఫిక్స్ డిపాజిట్ బాండ్లను సృష్టించి బాండ్ సొమ్ము కాజేసినట్లు తెలియజేశారు. రెండు ఫిక్స్ డిపాజిట్ లపై దాదాపు ఆరు లక్షల నాలుగు వేలను విడ్రా చేసినట్లు తెలియజేశారు. నకిలీ అసలు బాండ్ల పై ఉన్న చేతిరాతను పరిశీలిస్తే తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పని చేసిన ప్రేమ్ సింగ్ చేతిరాతకు రూఢీ అయిందని తెలియజేశారు. ఈ విషయమై తాండూరు పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసామని అన్నారు. నకిలీ సంతకాలు నకిలీ బాండ్లతో డిపాజిట్ల సొమ్ము కాల్ చేసిన ఖాతాదారుకు నష్టం జరగకుండా డిపాజిట్ పై రావలసిన మొత్తం సొమ్ము ఖాతాదారుకు అందజేస్తామని ఆయన తెలియజేశారు. ఇదే విషయమై తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తాండూరు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్లు విత్ డ్రా గోల్ మాల్ చేసిన ఫిర్యాదు తమకు అందిందని తెలియజేశారు. తాండూరు పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విశాలాక్షి అనే పేరు గల మహిళా కొన్ని సంవత్సరాల క్రిందట ఫిక్స్ డిపాజిట్ బ్యాంకులో చేశారు. అయితే ఫిక్స్ డిపాజిట్ కాలపరిమితి ముగిసిన అనంతరం సదరు మహిళ బ్యాంకులో డబ్బులు డ్రా చేసేందుకు వెళ్ళింది. దీంతో బ్యాంకులో ఇంతకుముందే విత్ డ్రా చేసిన విధంగా చూయించడంతో బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు అవాక్కయ్యాడు. దీంతో విశాలాక్షి మహిళ బ్యాంకు అధికారులను నిలదీయడంతో బ్యాంకు మేనేజర్ బ్యాంకులో పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ప్రేమ్ పైన అనుమానాలు రావడంతో బ్యాంకు మేనేజర్ ఫిక్స్ డిపాజిట్ చేసిన విశాలాక్షి మహిళతో ఫిర్యాదు తీసుకొని ఈనెల 16వ తేదీన తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు.బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు విశాలాక్షి అనే మహిళా ఫిక్స్ డిపాజిట్ మెచ్యూరిటీ గడువు ముగియడంతో బ్యాంకుకు రావడంతో విషయం వెలుగులోకి రావడం జరిగిందని తెలిపారు. దీంతో బ్యాంకులో పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ప్రేమ్ ను అదుపులో కి తీసుకొని విచారణ చేపడుతున్నట్లుగా తెలిపారు. ఇప్పటివరకు సుమారు రెండు ఫిక్స్ డిపాజిట్లకు సంబంధించిన ఆరు లక్షల నాలుగు వేల(6,04,000)రూపాయలను స్వాహా చేసినట్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈయనకు సహకరించిన వారు ఎవరెవరు ఉన్నట్లుగా విచారణ చేపట్టిన పడుతున్నట్లుగా తెలిపారు. కాగా ఈ కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తోంది.




## మార్కపూడి వేదనాయకం కి నివాళులర్పించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)** చందర్లపాడు మండలం కోనాయిపాలెం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త మార్కపుడి లాజర్ తండ్రి వేదనాయకం నిన్న అనారోగ్యంతో మరణించారు.సమాచారం తెలుసుకున్న నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, పార్టీ నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికినివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు.

# కోరుట్ల జనసేన ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను కోరుట్ల జనసేన పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదినం పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, పవన్ కల్యాణ్ అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మెగాస్టార్ చిరంజీవి వీరభిమాని నేరెళ్ళ రమేష్ ప్రతి జన్మదిన వేడుకలకు రక్తదానం చేస్తూ అందరికి ఆదర్శప్రాయంగా నిలిచి పలువురి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు కేక్ కటింగ్ చేసి, పండ్ల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు రమేష్, సాయి కృష్ణ, అనిల్, దాసోహం సురేష్, విజయ్, కరుణకర్, అభినవ్, శశి, జంపయ్య, మహేష్, భాస్కర్, అభిమానులు పాల్గొన్నారు.



## జనసేన కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జిగా

# వోడ్నాల రామారావు నియామకం

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** హైదరాబాద్ లో శుక్రవారం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధిష్టానం తెలంగాణలోనీ 119 నియోజకవర్గాల్లో ముఖ్య నాయకులకు వారి నియోజకవర్గ పరిధిలోని గ్రామ, మండల స్థాయి కమిటీలు నియమించడానికి బాధ్యతలు అప్పగించారు. దీంట్లో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ పూర్తి స్థాయి బాధ్యతలను వోడ్నాల రామారావుకు అప్పగించారు. ఈ సందర్భంగా వోడ్నాల రామారావు మాట్లాడుతూ పార్టీ హైకమాండ్ కోరుట్ల నియోజకవర్గ వ్యాప్తంగా మండల స్థాయి కమిటీలు, గ్రామ స్థాయిలో జనసైనికులను గుర్తించాలని, సంబంధిత వివరాలు రాష్ట్ర అధిష్టానానికి చేరవేయాలని దిశ నిర్దేశం చేసినట్లు తెలిపారు.



# కూటమి ప్రభుత్వం ఏడాదిలో 4 లక్షల 30 వేల పెన్షన్లు రద్దు చేశారు.


**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 22)**
వికలాంగుల సర్టిఫికెట్లలో పర్సెంటేజ్ తగ్గించాలని వైద్యులకు ప్రభుత్వం టార్గెట్ ఇస్తున్నారువికలాంగులు పింఛన్ల రద్దుకు వ్యతిరేకంగా రోడ్డెక్కారు , వికలాంగ సర్టిఫికెట్లు పొందిన వారిని దొంగలుగా చిత్రీకరిస్తున్నారుయూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,ఏ పంటకు మద్దతు ధర లేక రైతులు నష్టపోతున్నారుడీఎస్సీ మెరిట్ లిస్ట్ ఎందుకు ఇవ్వడం లేదు..రహస్యంగా ఎంపికైన వారికి సమాచారం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.విషృశాఖను మంత్రి చూడకుండా రెడ్ బుక్ చూస్తున్నారు, కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అయినా ఉద్యోగుల పీఆర్ సి ను నియమించలేదుపి4 స్పాన్సర్ల కోసం ఉద్యోగులపై ఒత్తిడి చేస్తున్నారు, కూటమి మంత్రులు పి4 కింద ఎంతమందిని దత్తత తీసుకున్నారు.కూటమి ఎమ్మెల్యేలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు,ఎమ్మెల్యేలకు చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారని చెబుతున్నారు. అయినా ఎమ్మెల్యేలు రెచ్చిపోతున్నారుఎమ్మెల్యేల అరాచకాలను నియంత్రించడంలో చంద్రబాబు విఫలమయ్యారు. నందమూరి హరికృష్ణ భార్యను ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ వ్యాఖ్యలు దుర్మార్గం.నందమూరి హరికృష్ణ భార్యను దూషిస్తే ఎన్టీఆర్ ను దూషించినట్టే,ఎమ్మెల్యే ని ఉపేక్షించడం కరెక్ట్ కాదు ,సస్పెండ్ చేయాలి.వికలాంగుల పక్షణ నిలబడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గా పోరాటం చేస్తాం... ఈ కార్యక్రమం లో నగర కార్పొరేటర్లు జిల్లా అనుబంధ సంస్థ అధ్యక్షులు వైఎస్ఆర్ సీపీ నాయకులు మరియు ఎస్వీ యూత్ పాల్గొన్నారు



# విద్యుత్ షాక్ తో బీఅర్ఎస్ నాయకుడి మృతి

## మల్లాపూర్ గ్రామంలో విషాదం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగష్టు 22 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.మల్లాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ వరలక్ష్మి భర్త గంధం నారాయణ (53)శుక్రవారం ఉదయం పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి, విద్యుత్ షాక్ తో మృతి చెందాడు ఉదయం వెళ్లిన వ్యక్తి మధ్యాహ్నం అయిన ఇంటికి రాలేదు. పోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా, విగతజీవిగా పడి ఉన్నాడు ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసిన అప్పటికే మృతి చెందాడు నారాయణ మృతి తో గ్రామం లో విషాదఛాయలు ఏర్పడగా ఈ ఘటనపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు



మృతుని ఫైల్ ఫోటో

# రాయికల్ స్మశాన వాటికలో అరకొర వసతులు



**రాయికల్ పట్టణం ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణంలోని సామూహిక స్మశాన వాటికలో అరకొర వసతులు ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైకుంఠధామం పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో శవ దహనానికి వచ్చే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్మశానంలో పిచ్చి మొక్కలను తొలగించి, వైకుంఠధామాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా, స్నానాల కోసం నీటి వసతిని కూడా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంకంగ్టి మండల పరిధిలోని దామర్ గిద్దా గ్రామ నివాసి %బా%.అంజవ్వ సీఎంఆర్ఎఫ్ 1 వ చెక్కు 27500 రూపాయలు మరియు 2 వ చెక్కు 11000 లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జ్ఞానేశ్వర్ పాటిల్, విఠల్ మాజీ సర్పంచ్,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ద

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23రిపబ్లిక్ న్యూస్** ఎల్లారెడ్డి నియోజకవర్గం, లింగంపేట మండలం మెంగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ నాయకులు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో గత 30 ఏళ్లుగా చూడని అభివృద్ధి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కేవలం 20 నెలల్లోనే సాధ్యమైంది. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న మన నియోజకవర్గం. మేము కూడా భాగస్వాములు కావాలని, ప్రజల సేవలో మదన్ మోహన్ గారితో కలిసి పనిచేయాలని, అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాము అని తెలిపారు.

# వినాయక చవితి మండపాల నిర్వాహకులకు శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించిన కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23రిపబ్లిక్ న్యూస్లి** నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ పోలీస్ స్టేషన్ లో వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసే మండపాల నిర్వాహకుల కోసం శుక్రవారం సాయంత్రం 5 గంటలకు కల్హేర్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మత పెద్దలు, మండపాల నిర్వాహకులు హాజరు కావాలని ఆయన కోరారు. నారాయణఖేడ్ లో ఈ సమావేశం జరగనుంది.

# జర్నలిస్ట్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆకుల మల్లికార్జున్ కు సన్మానం



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైన కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, "రణం" దినపత్రిక ఎడిటర్ ఆకుల మల్లికార్జున్ ను మున్నూరు కాపు కులబాంధవులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. కోరుట్ల పట్టణంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సన్మాన కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మున్నూరు కాపు ఉపాధ్యక్షులు బండారి శంకర్, జిల్లా రైతు అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, శ్రీ సాయి మునురుకాపు సంఘ అధ్యక్షులు సుతారి నరేష్, హనుమాన్ మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు శ్రీరాముల ప్రదీప్, శ్రీరామ మునురుకాపు అధ్యక్షులు నీలి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ శ్రీరాముల అమరేందర్, రైతులు జాప భూమారెడ్డి, నీలి చిన్న వెంకటి, పుప్పాల శేఖర్, పుప్పాల భాస్కర్, గోపు రమేష్, జాప వేణు, ఎం.రాజన్న, ఎం.గంగరాజము, డాక్టర్ రమేష్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చిత్రపటాని అవమానపరిచిన మొర్గి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పైన చర్య తీసుకోవాలి.

## -కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు,డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం మొర్గి మోడల్ స్కూల్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటాని స్థానిక ప్రిన్సిపాల్ ఛాంబర్ లో ఉన్న చిత్రపటాన్ని స్టోర్ రూమ్ లో పడి వేసి ఆమనపరిచిందని ఇది సరైన పద్ధతి కాదని వెంటనే స్కూల్ ప్రిన్సిపాల్ పైన చట్టపరమైన చర్య తీసుకోవాలని. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు యం,మైపాల్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రిన్సిపల్ ఛాంబర్ లో తన వెనకాల చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కొత్తగా వచ్చిన ప్రిన్సిపాల్ సువర్ణ అగ్రవర్ణ దృహంకారంతో వచ్చిన నుండి మా పైన ఆఫీసర్లు ఈ చిత్రపటాన్ని తీసేయమంటున్నారంటూ అవమానపరుస్తూ అక్కడున్న దళిత వర్గానికి చెందిన అధ్యాపకులతోని తీసేయమని ఒత్తిడి చేయడం జరిగింది. వాళ్ళు తీసి తీసేయకపోవడం వలన ఆమెను తీసి స్టోర్ రూమ్ లో చిత్రపటాన్ని క్రింద పడేయడం జరిగింది. సరైన పద్ధతి కాదు వారు జాబ్ చేస్తున్నారంటే బాబాసాహెబ్ పెట్టిన పుణ్యం వలనే జాబ్ చేస్తున్నారు వెంటనే అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేసి క్షమాపణ చెప్పాలని. చిత్రపటాని తీసేయమని పైన అధికారి ఎవరు చెప్పారో వారి పేరును బహిరంగ చెప్పాలని డిమాండ్ చేశారు. పై అధికారులు స్పందించి ప్రిన్సిపాల్ పైన చట్టపైన చర్య తీసుకోవాలని లేని యెడల అన్ని సామాజిక సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని చలో మొర్గి మోడల్ స్కూల్ కార్యక్రమాన్ని పెడతామని హెచ్చరించారు

# నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

## నారాయణ ఖేడ్ జేఏసీ కన్వీనర్ అలిగే జీవన్.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం లో మార్వాడి గో బ్యాక్ ఉద్యమం లో భాగంగా ఓయూ జేఏసీ రాష్ట్ర బంద్ పిలుపు మేరకు నారాయణ ఖేడ్ జేఏసీ కన్వీనర్ అలిగే జీవన్ ను ఉదయం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. దళిత యువకుడిపై దాడి కి నిరసనగా నారాయణ ఖేడ్ బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అలిగే జీవన్ మాట్లాడుతూ మార్వాడి వ్యాపారుల అరాచకాలు ఎక్కువయ్యాయని, దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని, లేని పక్షం లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పనుల జాతర-2025 కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మండల పరిధిలోని మద్వార్ గ్రామం లో నేడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర–2025 లో భాగంగా పనుల, పంటభివృద్ధి, భూసంరక్షణ,పర్యావరణ పరిరక్షణ,వ్యవసాయ క్షేత్రంనికి వెళ్లే రహదారులకు కలవట్లు, క్యాటరీన్ పెద్దలు( బర్రెలా పెద్దలు%ద%గొర్లు మేకల పెద్దలు) వంటి పనులలో భాగంగా ఈరోజు మద్వార్ మరియు లింగనాయక్ పల్లి గ్రామం పనుల జాతర కార్యక్రమం లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మొక్కలను నాటడం జరిగింది అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ%శ%కుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు మండల ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,నారాయణ మాజీ ఎంపీటీసీ,శివరాజ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,కృష్ణ ముదిరాజు, భూమయ్య ముదిరాజు, సర్దార్ నాయక్,రామ గౌడ్, మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ ప్రారంభం

## ప్రతీ అమావాస్య రోజున అన్నప్రసాద వితరణ



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా పట్టణంలోని ఆలయ ప్రాంగణంలో శుక్రవారం "అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ" కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. ముందుగా గోపూజ, అన్నపూర్ణ దేవి పూజ అనంతరం జరిగిన అన్న సంతర్పణలో పట్టణం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పాల్గొన్నారు. శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర్ శర్మ నేతృత్వంలో స్థానిక అర్చకులు భానుమూర్తి, దివాకర్ శర్మ వేదోక్తంగా పూజలు నిర్వహించారు. సుమారు 1,200 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించి పుణ్యఫలాన్ని పొందారు. ఈ సందర్భంగా ధర్మ ప్రచార సమితి నిర్వాహకులు మాట్లాడుతూ సనాతన భారత సంప్రదాయంలో భాగంగా పితృదేవతల సంతృప్తి, సమాజంలో భక్తి భావం పెంపొందించే ప్రయత్నంలో ఇలాంటి కార్యక్రమాలు ప్రతి అమావాస్య రోజున కొనసాగుతాయన్నారు. ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలకు, సభ్యులకు, సేవలో పాల్గొన్న భక్తులు, కార్యకర్తలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు మరింత పెద్ద స్థాయిలో ఈ అన్నప్రసాద సేవ కొనసాగించాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా సమితి ప్రకటించింది. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్ష కార్యదర్శులు మంచాల జగన్, బట్టు హరికృష్ణ, అన్న ప్రసాద సేవ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, నిర్వాహకులు మంచాల రమేష్, చౌటారి చిన్నరాజన్న, అందె శివ ప్రసాద్, పల్లెర్ల మహేందర్, కంటం సతాశివ్, మంచాల రాజలింగం, శ్రీపతి రమేష్, కట్కం రంజిత్, సాదిగె మహేష్, కొండబత్తిని అనంత కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శివ మార్కండేయ కోటి నవదుర్గ ఆలయ కమిటీ నియామకం



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ ఆధ్వర్యంలోని శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయ కమిటీని పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గా జిల్లా ధనుంజయ్, డైరెక్టర్లుగా అందె రాజేంద్రప్రసాద్, ఆడెపు నరేష్, కటుకం రవి కుమార్, అందె సురేష్, రుద్ర సురేష్ లను నియమించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జిల్లా ధనుంజయ్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఆలయ కమిటీ చైర్మన్ గా నియమించిన సంఘ అధ్యక్షులు, కార్యవర్గానికి, సంఘ నాయకులకు, కుల పెద్దలకు, శాశ్వత సభ్యులకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో జరిగే కార్యక్రమాలు, ఉత్సవాలు, పండగలు నిర్వహిస్తూనే ఇంకా కొత్తగా ఉత్సవాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలు మా ఆలయ కమిటీ సహకారంతో చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, ఉపాధ్యక్షులు కటుకం వినయ్ కుమార్, సహాయ కార్యదర్శి గోనెగొండ కుమారస్వామి, కోశాధికారి అందె రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి రా%శ%చందర్, అంగిరి రామకృష్ణ, చెన్న శ్రీనివాస్, నల్ల ప్రశాంత్, పడాల గణేష్, గాజుల మధు, పద్మశాలి యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులు బండి సురేష్, సహాయ కార్యదర్శి రాదం మహేందర్, కోశాధికారి రుద్ర విఘ్నేష్, కార్యవర్గ సభ్యులు గాజెంగి మనీష్, కస్తూరి కళాధర్, కటుకం శివకుమార్, బైరి ఆనంద్, బాసని రాజు, దైవశెట్టిలు అల్లే లక్ష్మీనారాయణ, వంగరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షత్రియ సమాజ్ సంఘ అభివృద్ధికి సహకరిస్తా

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్

## నూతన కార్యవర్గానికి ఆత్మీయ సన్మానం




**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ (పట్కారి) సంఘం ఇటీవల నూతన కార్యవర్గం ఎన్నికై ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు దొంది నందులాల్, ప్రధాన కార్యదర్శి శికారి గోపీకృష్ణ, కోశాధికారి జమన్ జ్యోతి రాజేంద్ర ప్రసాద్ కార్యవర్గానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎస్.ఎస్.కె భవనంలో సురభి నవీన్ కుమార్ నూతనంగా ఎన్నికైన సభ్యులకు శాలువాలతో ఆత్మీయ సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ.. క్షత్రియ సమాజ్ సంఘం అభివృద్ధికి, ఉన్నతికి తన పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఇందూరి సత్యం, న్యాయవాది బోయిని సత్యనారాయణ, మహేష్, నాగరాజు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం (బ్రహ్మ కుమారీస్) పూర్వ సంచాలిక రాజయోగిని దాది ప్రకాశ్ మణి పుణ్యతిథి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్, రైల్వే వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పడాల నారాయణ గౌడ్, కాలేజ్ కరెస్పాండెంట్ పోతిని ప్రవీణ్ కుమార్, నాయకులు తిరుమల గౌడ్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీ నారాయణ, చిద్రాల భూమయ్య, అరుణోదయ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఇతర కళాశాల విద్యార్థులు, పట్టణ యువకులు, ఇతరులు పాల్గొని రక్తదానం చేశారు.

# ధర్మపురి నియోజకవర్గంలో మంత్రి అడ్లూరి విస్తృత పర్యటన

## - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22 ( రిపబ్లిక్ న్యూస్ )**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని పెగడపల్లి, ధర్మపురి మండలాల్లో ధర్మపురి ఎమ్మెల్యే, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పెగడపల్లి మండలంలోని లింగాపూర్ గ్రామంలో పర్యటించి ఈజీఎస్ నిధులు సుమారు గా 40 లక్షల రూ.వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు, రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన అంగన్ వాడి భవనానికి శంకుస్థాపన చేశారు.

మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 16,30,500 రూపాయల విలువ 53 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం ఐతుపెల్లి గ్రామంలో నేషనల్ హెల్త్ మిషన్ కింద 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని అధికారులు



నాయకులతో కలిసి ప్రారంభించారు. పనుల జాతర -2025 కార్యక్రమంలో భాగంగా ధర్మపురి మండలంలోనీ నేరెళ్ల గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను, అలాగే 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదే విధంగా గోవిందు పల్లె గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు.




అనంతరం నర్సయ్య పల్లె గ్రామంలో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ అధికారులు,మండల నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత , జగిత్యాల ఆర్డీఓ పి. మధుసూదన్, జిల్లాస్థాయి అధికారులు, ఆయా మండలాల తహసిల్దార్, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం రోడ్ మలుపు వద్ద నేషనల్ హైవే డివైడర్ ను తొలగించాలి

## కమిషనర్ కు వినతి పత్రం అందేసిన కాంగ్రెస్ నాయకులు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణం హాజీపురా ప్రాంతంలోని అబ్దుల్ కలాం రోడ్ మలుపు వద్ద నేషనల్ హైవే డివైడర్లు స్థానిక ప్రజలకు, రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులకు అసౌకర్యం కలిగిస్తున్నాయి. ఈ డివైడర్ల వల్ల ప్రజలు రోడ్డును దాటి వెళ్లడం ప్రమాదకరంగా మారింది. వాహనాలు అత్యవసరంగా మలుపు తీస్తున్న సందర్భాల్లో సమస్యలు ఎదురవుతున్నాయి. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో స్కూల్ బస్సుకు రోడ్డు ప్రమాదం జరిగి కరెంట్ ట్రాన్స్ఫార్మర్ ను ఢీ కొట్టడం జరిగింది. ముఖ్యంగా స్కూల్ పిల్లలను తీసుకువెళ్ళే ఆటోలు, బస్సులు, వృద్ధులకు వాహనదారులకు, అంబులెన్స్ లాంటి అత్యవసర వాహనాలకు రాంగ్ రూట్లో ప్రయాణం వలన ఇబ్బందిగా మారింది. ఈ డివైడర్లను తీసివేసే అవకాశం గురించి పరిశీలించి, రహదారిపై ప్రయాణించే ప్రజల భద్రతకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్, అబ్దుల్ వాసిద్, అబ్దుల్ ముస్బిత్ (ముజ్జు), 02,వ వార్డ్ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ
హాజీపురా, అయూబ్, ఏఎంసీ డైరెక్టర్, వార్డు ప్రజలు, అమన్, సజీద్, వషారు, తహసీర్, బురహన్, షాదబ్, రూమన్, అతీక్, తదితరులు పాల్గొన్నారు.

# 80-బన్నూరు గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మాండ్ర,శివానందరెడ్డి ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

**జూపాడుబంగ్లా ఆగస్టు 22 రిపబ్లిక్ న్యూస్:-**

జూపాడుబంగ్లా మండలంలోని, 80-బన్నూరు గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా పిక్కిలి.శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు గా తిరుపతిరెడ్డి, పసుపుల శేఖర్ ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర.శివానందరెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లు పాల్గొనడం జరిగింది.

మొదట మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, వీరనారి ఐలమ్మ ల విగ్రహాలకు నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయ సూర్య లు నాయకులు, ప్రభుత్వ అధికారులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల, గ్రామ నాయకులు నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లకు గజమాలతో స్వాగతం పలకడం



జరిగింది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజవర్గ సీనియర్ నాయకుడు మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి, నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్-లింగాల.నాగరాజు, ఎంపీడీవో-డి.గోపికృష్ణ, తహసిల్దార్- చంద్రశేఖర్ నాయక్, కన్వీనర్ మోహన్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్-కడియం.వెంకటేశ్వర్లు యాదవ్, నాయకులు గిరీశ్వరరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద రెడ్డి, వెంకటరామిరెడ్డి, నారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ బాలమద్దిలేటి, పెద్దన్న, రవికుమార్, రవికాంత్, వేణుగోపాల్ రెడ్డి, రమణారెడ్డి, శివరామిరెడ్డి, జనసేన నాయకులు నల్లమల్ల.రవికుమార్, బిజెపి నాయకులు చల్లా.దామోదర్ రెడ్డి, రజక సంఘం నాయకుడు బస్తిపాటి.మౌలాలి, మాండ్ర పిఎ-మద్దిలేటి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఎ-రవీంద్ర మండల, నియోజకవర్గ స్థాయి కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, రైతులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సంగమేశ్వర దేవాలయ చోరీ కేసును చేదించిన పోలీసులు

## రూ. 20వేలు, సుత్తె స్వాధీనం ఇద్దరు స్నేహితులు అరెస్ట్, రిమాండ్

## 24 గంటలోనే చోరీ కేసు చేధింపు పై హర్షం

**యాలాల ఆగస్టు 22 (రిపబ్లిక్ న్యూస్)**




వికారాబాద్ జిల్లా యాలాల మండలం సంగింకుర్దు గ్రామ పరిధిలోని శ్రీ సంగమేశ్వర దేవాలయ చోరీ కేసు ను 24 గంటల లో దొంగలను పట్టుకొని రిమాండ్ కు తరలించారు. యాలాల పోలీసులు.

తాండూరు రూరల్ సీఐ నగేష్ కేసు యొక్క వివరాలు వెల్లడించారు.ఈ నెల 19 వ తేదీన సీసీ కెమెరా లను ధ్వంసం చేసి దేవాలయం హుండీ ని పగులకొట్టి నగదు ను దోచుకెళ్లారు దుండగులు.దేవాలయం పూజారి ఫిర్యాదు తో దర్యాప్తు చేపట్టాగా గ్రామంలో వ్యాసనాలకు అలవాటు పడి జులయిగా తిరుగుతున్న ఇద్దరు స్నేహితులు హరీష్, అరవింద్ అనే వీరు డబ్బులు చోరీ చేయాలానే దురుద్దేశం తో ఆలయంలో ఎవరు లేని సమయంలో ఓ సుత్తే ను తీసుకెళ్లి సీసీ కెమెరాలను, ఆలయం తాలాలను బద్దలు కొట్టారు. దేవాలయంలో చొరబడి హుండీ ని కుడా బద్దలు కొట్టి హుండీలో ఉన్న ఇరవై వేల రూపాయలతో హైదరాబాద్ కు పరారయ్యారు. అంతకు ముందు దేవాలయం అవరణలో రెక్కి నిర్వహించిన వీరిపై అనుమానలు రావడంతో వీరిపై నిఘా పెట్టిన పోలీసులు వీరిని అరెస్ట్ చేయడం జరిగింది. నిందితులు హరీష్, అరవింద్ చోరీను ఒప్పుకోవడం తో వారిని రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు . వరి వద్ద నుండి 20000 నగదును, సుత్తె ను స్వాదినం చేసుకున్నారు.24 గంటల లోనే కేసు ను చెందించడం పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# పసి ప్రాణాన్ని బలి తీసుకున్న

## నేషనల్ హైవే అధికారులు, -నేషనల్ హైవే స్థల ఆక్రమణదారులు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, కీసర గ్రామంలో స్వర్ణ టోల్ వే నిర్లక్ష్యం, పోలీస్ వారి నిర్లక్ష్యం, జిల్లా స్థాయి అధికారులు పసి ప్రాణాన్ని బలి, తీసుకున్నారు, కీసర గ్రామంలో నేషనల్ హైవే రోడ్డుని కొందరు ఆక్రమణదారులు ఆక్రమించు కొని విచ్చలవిడిగా హొటల్లు టీ స్టాల్స్, రకరకాల వ్యాపారస్తులు ఆ రోడ్డుని ఆక్రమించుకోని, వ్యాపారం చేసుకుంటున్న వాటిని తొలగించకుండా వారికి వత్తాసు పలుకుతున్న అధికారులు, రోడ్డు మార్జిన్ కనపడకుండా, ఆ ఆక్రమణ షాపులు రోడ్డు ముందుకు రావడం వలన, గ్రామ ప్రజలకు రోడ్డు దాటడానికి భయబ్రాంతు లకు గురి అవుతున్న పట్టించు కోని అధికారులు, కీసర గ్రామం లో నేషనల్ హైవే స్థలాన్ని, ఆ రోడ్డుని ఆక్రమించుకొని ముందుకు రావడం వలన చాలా ప్రమాదాలకు గురవుతున్న, ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతున్న పట్టించుకోనటు వంటి అధికారులపై ఆ పసి ప్రాణం మరణానికి కారకులైనా, వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.



# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహణ

## సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

## నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, ఆగస్టు 22, (రిపబ్లిక్ న్యూస్):**



పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 12 మంది పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ గారు సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేశారు.

# వికలాంగులు,పేదల పింఛను తొలగింపు విద్యుత్ చార్జీలు పెంపుతో ప్రజలపై భారం...

## కూటమి పాలనపై విమర్శలు వెల్లువెత్తిన మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

## రామసముద్రం మండలం వులపాడు,నరసాపురం,రాగిమాకులపల్లిలో బాబు ష్యూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమం...

**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 22**

రామసముద్రంమండలం వులపాడు,నరసాపురం, రాగిమాకులపల్లిలో శుక్రవారం మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక వైసిపి నాయకులతో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిలు నెరవేర్చడం లేదనే విషయాన్ని ఆరా తీసి పోస్టర్లను ఆవిష్కరించారు.గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు,,నాడు అందిన సంక్షేమ ఫలాలు కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని ప్రజలు వివరించారు. వికలాంగులు,వృద్దులు, నిరుపేదలకు అందించే పింఛన్లు అకారణంగా రద్దు చేయడం తక్కువైనది కాదని తద్వారా పేదలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.విద్యుత్ చార్జీలు పెంచి పేదలపై అదనపు భారం మోపుతున్నారని వివరించారు.నిరుద్యోగ భృతి ఏమైందని



ప్రశ్నించారు.మహిళల ఖాతాలో చేస్తామని చెప్పిన రూ.1500 ఎప్పుడూ వేస్తారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తామని చెప్పుకోవడం తప్ప ఏడాదిన్నర కాలంలో చేసిందేమిటని ప్రశ్నించారు. ఏ విధమైన పథకాలు కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శలు చేసారు.మదనపల్లె నియోజకవర్గంలో దిగ్విజయంగా బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుకు చేస్తూ చేపట్టిన కార్యక్రమం విజయవంతంగా చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి,భాస్కర్ గౌడ్,గెవెన్న,కృష్ణారెడ్డి, తిమ్మయ్య,ఎంపీపి కుసుమ కుమారి,వైస్ ఎంపిపి వెంకట్రమణారెడ్డి,ఈశ్వర్ రెడ్డి,సిపి సుబ్బారెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,రమణ,%జ.ఎ% ప్రకాష్,తిప్పరాజు,రెడ్డి శేఖర్,సుభాష్ చంద్ర, మునిరాజా, మునికృష్ణ, దేవరాజు,వెంకటరమణ,మునిరెడ్డి,చెంగప్ప,వీరే గౌడ్,వెంకటేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# కందిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మలారెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23రిపబ్లిక్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలోపనుల జాతరలో భాగంగా కంది మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మలారెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. మండలంలోని చేర్యాల అంగన్ వాడి భవనం, ఎర్దనూరు తండాలో పంచాయతీ భవన నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రనాయక్ పాల్గొన్నారు.



# పల్లె పాటలకు ప్రాణం పోసిన డాక్టర్ సిగిలిరేవు

**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 22, (రిపబ్లిక్ న్యూస్):**
జనజీవన సంస్కృతికి ప్రతిబింబాలు జానపద కళలు.
సుఖ దుఃఖాలను బానీలుగా చేసుకొని పల్లె ప్రజలు పాడుకునే పాటలు జానపదాలు. మానవుని వికాసానికి వినోదానికి మంచి నడవడికి జానపద కళారూపాలు ఆలంబనగా నిలిచాయి. సినిమాలు, టీవీలు లేని ఆ రోజుల్లో ఈ జానపద కళాకారుల ప్రదర్శనలకు బ్రహ్మరథం పట్టేవారు. అలిసిపోయిన పల్లె ప్రజలకు వీరి ప్రదర్శనలు సేద తీర్చేవి.జానపద, సాంస్కృతిక కళలు, కళారూపాలు మానవ శ్రమ నుండి పుట్టి పురుడు పోసుకొన్నవే.
నేడు ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా
డాక్టర్ సిగిలిరేవు రాయలసీమ నుండి జానపద పాటలను అందించిన కళా పిపాసి.అయన రాయలసీమ జానపదాలను భావితరాలకు అందించాలనే దృఢ సంకల్పంతో ఉన్న డాక్టర్ సిగిలిరేవు రామాంజనేయులకు మా టీవీ వారు రేలా రే రేలా అనే కార్యక్రమానికి ఆయన్ను సెలెక్ట్ చేయడం జరిగింది. మా టీవీ వేదికగా రాయలసీమ జానపదాల గొప్పతనాన్ని ప్రదర్శించే అవకాశం ఆయనకు దక్కడం అదృష్టం మర్చిపోలేనని జ్ఞాపకం అంటాడు ఆయన. రాయలసీమలో జానపదాలు ఎంత గొప్పగా ఉంటాయో ఇక్కడి పరిస్థితులను ఇంకెంత గొప్పగా వివరించాయో తెలిపే జానపద గేయాలను ఎంచుకున్న రామాంజనేయులు మాకు రాజు అని గోరేటి వెంకన్న అభినందించడంతో రాయలసీమ జానపదం గొప్పతనం మనకు తెలుస్తుంది. వందేమాతరం శ్రీనివాస్ తన తలకు ఉన్న జానపద కిరీటాన్ని అభినందిస్తూ సిగిలిరేవు తల మీద పెట్టినప్పుడు ఇది కదా నా రాయలసీమ జానపద సంపద గొప్పతనం అనిపించిందని సంతోషాన్ని వ్యక్తం చేశాడు. మా టీవీ రేలా రే రేలా ఐదవ దరువులో ఫైనల్ కు చేరుకొని రెండో విజేతగా నిలవడం ఆయన జీవితంలో ఒక సువర్ణ అధ్యాయం అంటాడు.ఆయన చిన్ననాటి ఊరి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూనే ఐదవ తరగతి తరువాత చదువుకోవడానికి హాస్టల్ బాట పట్టాడు. స్కూల్ లైఫ్ నుంచే ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు తన జానపద గేయాల ప్రస్థానాన్ని కొనసాగిస్తూ వచ్చాడు. జానపదాన్ని గుండెల్లో నింపుకొన్న వ్యక్తి. ఆయన ఆలోచనలు చివరికి ఏ విధంగా మారాయి అంటే అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ చదివే రోజుల్లోనే జానపదాలపై ఉన్న మక్కువతో పరిశోధన చేసి పి.హెచ్. డి చేయాలనే ప్రణాళిక వేసుకున్నాడు.ఆర్ట్స్ కళాశాలలో




**రేలా రే రేలా ప్రోగ్రామ్ లో**
**రాయలసీమ జానపదాన్ని పాడుతున్న రామాంజనేయులు**

కళకు మరింత పదును పెట్టిన వ్యక్తి. ఆయన కళాశాల విద్యార్థిగా ఉన్నప్పుడు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో కళలను ప్రదర్శించి ఎన్నో బహుమతులు గెలుచుకున్నాడు. అనంతరం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో పీజీ విద్యార్థిగా కొనసాగాడు. విశ్వవిద్యాలయం మొదలెట్టినప్పటినుంచి నాటి వరకు ఎప్పుడూ సాధించని ఘనత స్టూడెంట్ కల్చరల్ రిప్రజెంటివ్ గా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి యూత్ ఫెస్టివల్స్ లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి అందించడం జరిగింది.అలా అన్ని విభాగాలలో బహుమతులు రావడానికి భార్య దాదాభి ముఖ్య కారణమని చెబుతాడు.
ఆమె ఒక మంచి గాయిని పీజీ తరువాత తననే వివాహం చేసుకున్నానని తెలిపారు.తన బాల్యంలో ఆయన తల్లి లక్ష్మీదేవి పాడుతుంటే మిగతావారంతా వంత పాడే వారు, ఏ సందర్భం వచ్చినా అమ్మ తీయని గొంతులో నుంచి వచ్చే పాటలను వింటూ పెరిగిన వ్యక్తి డాక్టర్ సిగిలిరేవు రామాంజనేయులు. నాన్న సిగిలిరేవు లక్ష్మయ్య కూడా రంగస్థల కళాకారుడు రాత్రి సమయంలో హరిచంద్ర అడివి సీను పద్యాలు పాడుతున్నప్పుడు ఆయనతో పాటు వెళ్లి రాత్రంతా అక్కడే ఉండి వింటూ రంగస్థలం నాటకాలను చూస్తూ నిద్రపోయేవాడినని చెబుతాడు.తల్లిదండ్రులు కళాకారులైనప్పుడు ఇక నేను ఏమి అవుతాను చెప్పండి అంటూ సరదాగా ఆయన గురించి "రిపబ్లిక్" కి డా "సిగిలిరేవు రామాంజనేయులు ప్రస్థానాన్ని, జానపద కళాకారుడిగా మొదలు పెట్టి నేడు రాయలసీమలో ప్రముఖ వాగ్గేయకారుడిగా ఎదిగిన తీరును తెలిపాడు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో చదువుకునే రోజుల్లోనే ఆయన జానపద పాటలు పాడడంతో పాటూ పాటలు రాయడం కూడా మొదలుపెట్టాడు.చైతన్య గేయాలు, దేశభక్తి గేయాలు రాయడంతో పాటూ ప్రజా ఉద్యమాలలో పాల్గొని ఉద్యమ గేయాల ప్రస్థానం మొదలెట్టాడు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఉవ్వెత్తున ఎగిసిన సమైక్యాంధ్ర ఉద్యమ సెగను రగిలించి ఒక ప్రజా కళాకారుడిగా తన గొంతును గట్టిగా వినిపించాడు.శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుంచి పీజీ పూర్తి చేసిన తర్వాత రాయలసీమ జానపదంపై ఇక్కడే పరిశోధన చేయడానికి పరితపించాడు. ఇక్కడ ఆయన అనుకున్న లక్ష్యం నెరవేరకపోవడంతో యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో పరిశోధక విద్యార్థిగా చేరి ఒక దశాబ్దపు రాయలసీమ కథానికలు - సామాజిక,సాహిత్య అధ్యయనం (1991-2000) అనే అంశం పై పరిశోధన చేసి యోగివేమన విశ్వవిద్యాలయం నుంచి 2021 లో డాక్టరేట్ అందుకోవడం జరిగింది. రాయలసీమ కథలల్లో ఇక్కడి ప్రజల జీవితాల్ని చదివిన డాక్టర్ సిగిలిరేవు కూడా కథలను రాయాలని అనుకున్నాడంట.కథల రూపంలో ఇక్కడి జీవితాలను తెలుసుకోవడానికి ఆయనకు ఏళ్ల సమయం పట్టిందని గ్రహించి ప్రజలకు సూటిగా చేరువయ్యే పాటలతోనే తన ప్రస్థానం కొనసాగిస్తున్నాడు.శ్రమజీవులు తమ శ్రమని మర్చిపోవడానికి, అలసట నుంచి ఉపశమనం పొందడానికి పనితోపాటూ పాటలు అల్లుకొని పాడుకునే వాళ్లు. ఆ జానపద పాటల్లోనే వాళ్ళ జీవితాలు ఉండేవి. వాళ్ల కష్ట సుఖాలు, పండగలు పబ్బాలు, ఇలా ఏ సందర్భం వచ్చిన మనిషి పుట్టుక నుంచి చావు వరకు ఆయా సందర్భాలకు సంబంధించిన పాటలు మనకు మన పూర్వీకులు అందించడం జరిగింది. రాయలసీమలో ఎన్నో ప్రముఖ జానపదాలను మనకు మన పూర్వీకులు అందించారని వాటిని వెలికితీయడంలో మనం విఫలమయ్యామని చెబుతాడు ఆయన. విశ్వవిద్యాలయాలు సైతం రాయలసీమ జానపదాన్ని తగిన రీతిలో పరిశోధించలేదని ఆ లోటు స్పష్టంగా ఉందని ఏ వేదిక ఎక్కినా తన ఆవేదనను వ్యక్తం చేస్తానన్నాడు.రాయలసీమ పరిస్థితులను పాటలుగా రాస్తూ



**డా "సిగిలిరేవు రామాంజనేయులు**

పాడుతున్నాడు. ప్రదర్శనలు ఇస్తూన్నాడు.యూట్యూబ్ వేదికగా సిగిలిరేవు అఫీషియల్ చానెల్ లో రాయలసీమపై పాలకులు, నాయకులు చేసిన మోసాలని తమ పాటల్లో ప్రశ్నిస్తున్నాడు. రాయలసీమ లో ఓ ప్రజా వాగ్గేయకారుడిగా డా " సిగిలిరేవు రామాంజనేయులు ముందుకు సాగుతున్నాడు. రాబోయే రోజుల్లో ఆయన కలం నుండి
డా "సిరానే పేరుతో పాటలు రాబోతున్నట్టు ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా తెలిపారు.

## సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ అనంతరం అవగాహన

### శక్తి టీం బృందం






**నంద్యాల క్రైం, ఆగస్టు 22, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శుక్రవారం అక్కడ చదువుతున్న బాలికలకు తమకు తాము స్వీయ రక్షణ పొందేందుకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ మహిళల కోసం ఏర్పాటు చేసినటువంటి సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్ ను మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం ఆధ్వర్యంలో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది చేత అక్కడ చదువుతున్న అమ్మాయిలకు వారం రోజులపాటు సెల్ఫ్ డిఫెన్స్ నందు శిక్షణ అనంతరం వారిచేత నేడు సెల్ఫ్ డిఫెన్స్ ప్రదర్శన చేయడంతో పాటు అవేర్నెస్ కల్పించడం జరిగింది. ఏదైనా ఆపద సమయంలో తమకు తాము రక్షించుకుంటూ భయాందోళనలు విడనాడి ధైర్యసాహసాలు నెరవేర్చుకోవాలని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం వారికి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన

### సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్

**నంద్యాల క్రైం, ఆగస్టు 22, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణ కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు శుక్రవారం సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ విద్యార్థులకు సైబర్ నేరాల గురించి అవగాహనకార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న సందర్భంగా సైబర్ నేరాల పట్ల విద్యార్థులు పూర్తిగా అవగాహన కలిగి ఉండడంతో పాటు మీ తల్లిదండ్రులు, మీ స్నేహితులు బంధువులు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ప్రజలు స్వీయ నియంత్రణ కోల్పోయి సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోతున్నారు. తక్కువ ఇన్వెస్ట్మెంట్ తో




ఎక్కువ డబ్బులు వస్తాయని, సులువుగా డబ్బులు సంపాదించాలని అత్యాశకు పోయి, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని డబ్బులు పోగొట్టుకుంటున్నారు.తెలియని వ్యక్తులతో సోషల్ మీడియా ప్లాట్ఫారం నందు అనగా వాట్సాప్, ఫేస్బుక్, ఇంస్టాగ్రాము లో చాటింగ్ చేయవద్దు. మోసపూరిత ఏపీకే ఫైల్, ఈ మెయిల్స్,ఇతర



యాప్లు, లింకులు మొదలగు వాటి ద్వారా హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేశారు. విద్యార్థులు అనవసర లింక్లను, అప్లికేషను లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు గురించి వివరించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 ట్రోల్ఫ్రీ నంబర్కు డయల్ చేయాలని లేదా సైబర్ క్రైం వెబ్ సైట్లో నమోదు చేసుకోవాలన్నారు.

## పుంగనూరు మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ మరియు సింగల్ విండో చైర్మన్ ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు








**పుంగనూరు ప్రతినిధి 22 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**
పట్టణంలోని మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ మరియు సంఘం చైర్మన్ ల ప్రమాణ స్వీకారానికి వచ్చిన రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి, జనసేన పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి గంగాధర్ రాయల్ పాల్గొన్నారు. వీరికి పుంగనూరు మండల టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోడీ యొక్క సర్కిల్ నుండి మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.. ర్యాలీలో మంత్రివర్యులు కూటమి నాయకులు కలిసి ట్రాక్టర్ నడుపుతూ పుంగనూరు పురవీధుల్లో పాల్గొన్నారు. తర్వాత జరిగిన పుంగునూరు మండలం మార్కెట్ కమిటీ చైర్మన్గా నలవాల సమీపతి మరియు సింగల్ వండ చైర్మన్ పగడాల రమణ ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాత పట్టణంలోనే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ప్రజాదర్బార్ కార్యక్రమంలో కూటమి నేతలు మరియు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డికి మరియు చల్ల రామచంద్ర రెడ్డికి దృశ్యాలతో మరియు పుష్పగుచ్ఛంతో సన్మానించారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి పుంగునూరు రూరల్ మండలం ప్రసన్నయ్య గారి పల్లె వద్ద హంద్రీనీవా జలాలకు జలహారతి ఇవ్వడం జరిగింది.తర్వాత సోమల మండలం మార్కెట్ చైర్మన్ ల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు ఇస్తున్నాం సోమల మండలంలో గత 30 సంవత్సరాలుగా టిడిపి కష్టపడి పనిచేసిన కర్ణం శ్రీనివాస్ నాయుడు కు ఏం సి చైర్మన్ మరియు శివశంకర్ కి సింగల్ విండో చైర్మన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వెంకటరమణ రాజు, మాదిరాజు లక్ష్మణ్ రాజు (పతి రాజు) రాందాస్ చౌదరి, కోలా సోమశేఖర్, టిడిపి కార్యకర్తలు, జనసేన నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ రావడం కోసం విశిష్ట పూజలు

### : చౌడేపల్లి మండల వైఎస్ఆర్సిపి కుటుంబం



**పుంగనూరు ప్రతినిధి 22 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**



చౌడేపల్లి మండలంలోని పెద్దకొండామర్రి గ్రామంలో గంగమ్మ గుడిలో అమ్మవారికి అభిషేకం పూజలో చేయించిన పెద్దకొండామర్రి గ్రామపంచాయతీ నాయకులు. మండల అధ్యక్షుడు నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ మిథున్ రెడ్డి గారు తప్పుడు కేసులు నుండి అమ్మ వారి ఆశీస్సులతో కడిగిన ముత్యంలా బయటకు వస్తారని, అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడూ పెద్దిరెడ్డి కుటుంబానికి ఉంటాయని అన్నారు. కోర్టు ఇచ్చిన సౌకర్యాలను కూడా మిథున్ రెడ్డి గారికి జైల్లో కల్పించలేదని అని ఆయన మండిపడ్డాడు. ఈ కార్యక్రమంలో పెద్దకొండమర్రి సర్పంచ్ జయసుధ, మాజీ బోయకొండ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, మాజీ జెడ్పిటిసి రుక్మిణమ్మ,మండల ఉపాధ్యక్షులు వెంకటరమణ, కృష్ణారెడ్డి, తానధర్ నాగరాజ , ఎస్ పవన్ కుమార్, చెంగారెడ్డి,షంషీర్, బాబు, ఓబులేష్, జిఆర్ఎస్ రమణ, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# జర్నలిస్టు వృత్తి బాధ్యతాయుతమైనది

## సమ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అపూర్వం -మంత్రి సత్య కుమార్ యాదవ్






**అనంతపురము జిల్లా పరిషత్, ఆగస్ట్ 22,(రిపబ్లిక్ న్యూస్):** జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురించి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనీ, సమాజంలో అవినీతి, సామాజిక రుగ్మతలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల కీలక బాధ్యత" అని, జర్నలిస్టు వృత్తి బాధ్యతాయుతమైనది... సమ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అపూర్వమని ఆం.ప్ర రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

శుక్రవారం ఉదయం జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(జాప్) ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉమ్మడి అనంతపురం జిల్లా జాప్ జర్నలిస్టుల మహాసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డా. సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ, "జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురించి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలి. సమాజంలో అవినీతి, సామాజిక రుగ్మతలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల కీలక బాధ్యత" అని పేర్కొన్నారు. తాను జర్నలిస్టు కావాలనే కోరికతో సమాజ సేవ పట్ల ఆసక్తి కలిగి ఉన్నానని, జర్నలిస్టులపై గౌరవం ఉందని మంత్రి తెలిపారు. "ఇది బాధ్యతతో కూడిన వృత్తి. జర్నలిస్టుగా సమాజంలోని అన్ని రంగాలపై అవగాహన కలిగి ఉండాలి" అని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం పట్ల కట్టుబడి ఉన్నదని వెల్లడించారు. జర్నలిస్టులు అవసరాలపై పలు అంశాలపై ప్రభుత్వం రాయితీలు అందిస్తుందని తెలిపారు.

వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ను జర్నలిస్టు, వారి కుటుంబ సభ్యులకు రూ. 2 లక్షల వరకూ కార్పొరేట్ వైద్యం డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా అందుబాటులో తెచ్చామని అన్నారు. కరోనా కాలంలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వారా ఇచ్చారని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కొరకు పలు కార్యక్రమాలు అమలవుతున్నాయని మంత్రి తెలిపారు. డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ హాస్పిటల్స్‌లో వైద్యం సమస్యలపై స్పందిస్తూ, ఏవైనా సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పలు జిల్లాల్లో క్యాథ్ ల్యాబ్‌లు, కర్నూలులో క్యాన్సర్ హాస్పిటల్ పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అక్రిడిటేషన్లకు సంబంధించి, ప్రభుత్వం నూతన జీవో 84 విడుదల చేసిందని, త్వరలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇల్లు లేని జర్నలిస్టులకు స్థలాలు, ఇంటి నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని చెప్పారు.

### సోషల్ మీడియా సమాజానికి మేలు చేసే అంశాలను ప్రచారం చేయాలని సూచించారు

గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, ప్రజల గొంతుగా నిలిచిన జర్నలిస్టులపై ఆంక్షలు విధించడం చూశామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్పందించే పాలనను అందించేందుకు పని చేస్తోందని తెలిపారు. "ప్రతి రోజు ఉదయం తన శాఖపై వచ్చిన ప్రతికూల వార్తలు చదివి వాటి వాస్తవాలు తెలుసుకునీ, ప్రాధాన్యత మేరకు రీజాయిండర్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాప్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలనతో సమావేశం ప్రారంభమై, అనేక అంశాలపై చర్చలు జరిగాయి. జాప్ సంఘం నుంచి అందిన వినతులను పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి తెలిపారు.

# బోయకొండ గంగమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యులకు దరఖాస్తులు






**పుంగనూరు ప్రతినిధి 22 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**
కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయ పాలకమండలి సభ్యులుగా పుంగనూరు నియోజకవర్గ జనసేన పార్టీ శ్రేణులు దరఖాస్తులు చేసుకున్నారు. పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ గంగాధర్ (చిన్న ) తో పాటు 13 మంది సభ్యులు ఈవో మరియు ఉప కమిషనర్ ఏకాంబరం కు దరఖాస్తులు అందించారు. అనంతరం చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయాన్ని దర్శించుకుని అనంతరం చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆయన పేరు మీదు, అలాగే పవన్ కళ్యాణ్ పేరుమీద అర్చనలు చేసి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జనసేన పార్టీ తరపున గంగాధర్ కు చైర్మన్ పదవి దక్కాలని, ప్రతి ఒక్కరికి బోర్డు సభ్యులుగా నియమితులు అవ్వాలని ఆయన కోరారు . అనంతరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గంగాధర్ రాయల్ (చిన్న రాయల్) మాట్లాడుతూ బోయకొండ గంగమ్మ వారి ఆశీస్సు లతో బోయకొండ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తమ తోడ్పాటును అందిస్తామని ఆయన తెలిపారు. తనకు అవకాశం లభిస్తే ఆలయ అమ్మవారి సేవకుడుగా పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, రాందాస్ చౌదరి, కోలా సోమశేఖర్, పగడాల రమణ, మనేరు హేమంత్ కుమార్, చరణ్ రాయల్ జన సైనికులు, నాయకులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు






**పుంగనూరు ప్రతినిధి 22ఆగస్టు రిపబ్లిక్ న్యూస్** చౌడేపల్లి బస్టాండ్ లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన మురళి, మనేరి హేమంత్ కుమార్ , చరణ్ రాయల్, శ్రీకాంత్, నరేష్, శేఖర్, చరణ్ తేజ్, జావిద్, కాలేశా, మరియు చిరంజీవి అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జా చేసిన వారిపై మదనపల్లె డీఎస్పీ ఎస్. మహేంద్ర కు ఫిర్యాదు చేసిన చేనేత కార్మికులు ..



**మదనపల్లె (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 22** కోళ్లబైలు పంచాయతీలోని భూమిని కొందరు కబ్జా చేసి బెదిరింపులకు గురి చేస్తున్నారని మదనపల్లి డిఎస్పీ మహేంద్ర కు చేనేత కార్మికులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇదే అంశంపై తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కబ్జారాయళ్లు తమను బెదిరిస్తున్నారని వాపోయారు. వారికి ఓ హెూం గార్డు వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపించారు. తమ భూమిని కబ్జా చేసిన వారి నుండి ఇప్పించాలంటు తమకు న్యాయం చేయాలనీ కోరారు.

# రిపబ్లికాన్,పార్టీ నాయకులతో బహుజనసేన నాయకులు కలవడం జరిగినది ఎస్సీ ఎస్సీ ఎస్టీ బీసీలు గురించి చర్చించడం జరిగినది

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 22**
ఈరోజు రిపబ్లిక్ కన్ సేన మరియు పవర్ టు సేవా రైట్స్ కులుకులపల్లి రామప్ప ప్రెసిడెంట్ గారు ఈరోజు బహుజన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప గారితో మరియు బహుజన నాయకులతో చర్చలు ఎస్టీ, బీసీ ఓబీసీలు మరియు పార్టీ వ్యవస్థలు గురించి మాట్లాడుతూ చర్చించారు కులుకులపల్లి రామప్ప రిపబ్లికం నేషనల్ పార్టీ అంబేద్కర్ యొక్క గ్రాండ్ సన్ డాక్టర్ ఆనంద్ రాజ్ అంబేద్కర్ స్థాపించినటువంటి పార్టీ పవర్ టూ సేన హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు కులుకులపల్లి రామప్ప గారితో చర్చించడం జరిగింది అనగా కుప్పంలో రిపబ్లిక్ పార్టీ నాయకులు మరియు బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప తో ములకలపల్లి పంచాయతీ అధ్యక్షులు రాము కలసి



రిపబ్లిక్ పార్టీ నాయకుల దగ్గర దళితుల సమస్యల మీద మరియు రాజ్యాధికారం గురించి చర్చించడం జరిగినది మరియు కుప్పంలో వన్నె కుల క్షత్రి,బీసీ మరియు ఎస్సీ కులాలు కలిస్తే రాజ్యాధికారం మనకే దక్కుతుందని రిపబ్లిక్ పార్టీ నాయకులతో బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప గారు చర్చించడం జరిగినది మరియు రాబోయే ఎన్నికల్లో మనం ఎవరితో కలవాలి అన్న నిర్ణయాన్ని కూడా చర్చించడం జరిగినది తొందర్లో బహుజన సేనరాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు గారితో చర్చించిన తరువాత పత్రిక ముఖంగా తెలియజేస్తామంటూ బహుజనసేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప గారు రిపబ్లిక్ పార్టీ నాయకులకు చెప్పడం జరిగినది తొందర్లో ఎవరితో కలుస్తామని నిర్ణయం పత్రిక ముఖంగా తెలియజేస్తామంటూ ఈ కార్యక్రమానికి నికి బహుజనసేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప గారు మరియు ములకలపల్లి పంచాయతీ అధ్యక్షులు రాము గారు మరియు రిపబ్లిక్ పార్టీ నాయకులతో పాల్గొనడం జరిగినది

# బలిజ కాపుల అభివృద్ధికి సహకరించండి

### ఎమ్మెల్యే పల్లాకు వినతి పత్రం అందజేత

### మన అసోసియేషన్ అధ్యక్షుడు అరిగెల మనోహర్



ఎమ్మెల్యే పల్లా తో మన అసోసియేషన్ అధ్యక్షులు అరిగెల మనోహర్

**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 22, (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ను విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బలిజ కాపు నాయకులు "మన అసోసియేషన్" అధ్యక్షుడు అరిగెల మనోహర్ మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బలిజ కాపులు కృషి చేశారని తెలిపారు. ఘన విజయం కోసం ఐక్యంగా ఉండి కూటమి ప్రభుత్వాన్ని మెజారిటీతో గెలిపించుకున్నామని పల్లా శ్రీనివాస్ కు అరిగెల మనోహర్ వివరించారు. బలిజ కాపుల కృషిని గుర్తించి వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పడాలన్నారు. అనంతరం పార్టీ కోసం కష్టపడిన నాయకులను కార్యకర్తలను ప్రోత్సహించాలని అరిగెల విజ్ఞప్తి చేశారు. అనంతరం బలిజ కాపులను గుర్తించి కూటమి ప్రభుత్వం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లాలని అరిగెల వివరించారు. బలిజ కాపుల సంక్షేమ అభివృద్ధి పై కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని పల్లా శ్రీనివాస్ స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా తో అరిగెల మనోహర్ భేటీ కాగా రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్రంగా చర్చ జరుగుతోంది.

# అభివృద్ధి పనుల నిమిత్తం మంత్రి శ్రీధర్ బాబును కలిసిన జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 22 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబును కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు కోసం నిధులు మంజూరు చేయించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి నర్సింగరావు తెలిపారు.

# కొండపల్లి జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు




**ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి ప్రతినిధి, ఆగస్టు22 (రిపబ్లిక్ న్యూస్)**
తెలుగు చలనచిత్ర ఇలవేల్పు, మెగాస్టార్ పద్మ విభూషణ్ డాక్టర్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు కొండపల్లి మున్సిపాలిటీ జనసేన నాయకులు యర్రంశెట్టి సాయి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజవర్గం ఇంచార్జ్ అక్కల గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి జీవితం ఎంతోమందికి ఆదర్శమని స్వయంకృషి తో ఒక వ్యక్తి ఎలా ఎదిగాడో తెలియడానికి ఆయన జీవితమే ఆదర్శం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ జనసేన అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ జనసేన సెంట్రల్ ఆంధ్రా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాని, కాపు నాయకులు అడపా శివ జనసేన నాయకులు అశోక్ బాబు, హరీష్, రమేష్, హేమంత్ సురేష్, ఆనంద్ ,పండు, ఈశ్వర్, గోపి తదితరులు పాల్గొన్నారు.